## మంగళవారం నుండి ఐలోని మల్లన్నకు సుధావలి వర్ణ లేపనం



4 లో


# సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 9 | డిసెంబర్ | 2024 | పేజీలు : 17


# కొన్నే చేశాం... అన్ని చేస్తాం

- అక్షర నిధులు సమీకృత గురుకులాలు
- అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకులాల ఏర్పాటు
- విద్యావ్యవస్థ మరింత బలోపేతానికి సర్కారు కృషి
- 125 కోట్ల వ్యయం తో సమీకృత గురుకులాల భవన నిర్మాణానికై శంకుస్థాపన
- రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



కురవి డిసెంబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో కొన్నే అమలు చేశామని అన్ని అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం

మిగతా 2లో..



# కాకతీయుల కళా వైభవానికి కొత్త రూపం

- కోట గుళ్ళు, గణపసముద్రం సరస్సు అభివృద్ధికి అడుగులు
- రామప్ప సరసన కోటగుళ్లకు ప్రత్యేక స్థానం
- మొదటిసారి కోటగుళ్ళ అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు
- రామప్ప, కోట గుళ్ళ , గణపసముద్రం,ఇంచర్ల అభివృద్ధి కి రూ.73,74 కోట్ల నిధుల కేటాయింపు

గణపురం డిసెంబర్ 08

మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళా వైభవానికి కొత్త రూపం సంతరించు కోనుందికాకతీయులు నిర్మించిన రామప్ప ఖ్యాతి ఖండాం తరాలు దాటింది. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన రామప్ప సరసన ఇప్పుడు కోట గుళ్ళ కు స్థానం దక్కింది. కోటగుళ్ల చరిత్రలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించగా ఉమ్మడిగా రామప్ప దేవాలయ అభివృద్ధి తో పాటు కోటగుళ్ళకు అవకాశం కల్పించారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి కేవలం 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాకతీయుల కళాక్షేత్రం

మిగతా 2లో..



## గిరిజన మహిళా ప్రజాప్రతినిధిని అవమానిస్తారా..!

- ప్రోటోకాల్ పాటించరా
- సంస్కారమా...కుసంస్కారమా
- టెండర్ లేకుండా శంకుస్థాపన ఎలా
- గాలి కార్యక్రమాలు ప్రజలు గమనిస్తున్నారు
- బహిరంగ క్షమాపణ లు చెప్పాలని డిమాండ్
- స్పీకర్ కు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేస్తా
- మాజీ మంత్రి,ఎం ఎల్ సి సత్యవతి రాథోడ్
- కాంగ్రెస్ ప్రభుత్వం పై హాట్ కామెంట్స్

3 లో

# గర్జిస్తున్న గ్రామ సింహాలు

- పట్టింపే లేనీ అధికారులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- గ్రామాలలో ప్రత్యేక అధికారులు ఉన్నట్టా లేనట్టా
- అసహనం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు
- చర్యలు తీసుకోవాలని అధికారులకు మండల ప్రజలు వేడుకోలు
- రెండు నెలల లో 7 గురి వ్యక్తులను కరిచిన వీధి కుక్కలు



7 లో

# కాకతీయుల కళా వైభవానికి కొత్త రూపం



**కోటగుళ్ళ చరిత్రలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం సాస్కి పథకంలో నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల**

**అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసిన కేంద్ర పర్యాటక శాఖ**

**టూరిజం హబ్ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభం**

మొదటి పేజీ తరువాయి..

గణపేశ్వరాలయం కోటగుళ్ళకు త్వరలో మహార్దశ పట్టనుంది. రామప్ప కోటగుళ్లతోపాటు గణప సముద్రం, సరస్సు, రామప్ప సమీపంలో ఉన్న ఇంచర్ల గ్రామాన్ని కూడా సాస్కి పథకం లో చేర్చి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది. కాకతీయుల కట్టడాలకు రోజురోజుకు పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. దీంతో ఆలయాలభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. కేంద్ర పర్యాటక, సాంస్కృ తిక శాఖ ఆధ్యాతిక వారసత్వ వృద్ధి పథకం (ప్రసాద్) 2022లో చేర్చింది. సాస్కి స్కీం ద్వారా మరింత అభివృద్ధి చేయనున్నారు.

## రామప్ప సరసన కోటగుళ్ళకు స్థానం

రామప్ప కోటగుళ్ల రెండు ఆలయాలను కాకతీయులు నిర్మించినప్పటికీ రామప్ప కు మాత్రం ప్రపంచ పఠంలో స్థానం దక్కింది శిథిలావస్థకు చేరిన కోటగుళ్ళు నిరాధారణకు గురికాగా 18 సంవత్సరాల క్రితం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి దాతల సహకారంతో ఆలయాన్ని అంచెలం చెలుగా అభివృద్ధి చేశారు. ఆలయ ప్రాంగణంలో గోశాలను నిర్మించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి, కార్తీక పౌర్ణమి వేడుకలు ఇక్కడ ఘనంగా జరుగుతాయి. ఆలయాన్ని సందర్శించేందుకు పర్యటకులు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు రామప్ప దేవాలయాన్ని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రామప్ప కు కేవలం 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోటగుళ్ల అభివృద్ధికి నడుం బిగించింది. కోట గుళ్ళు గణప సముద్రం సరస్సు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం ఇదే మొదటిసారి. గతంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లు కేటాయించి కొంత పనులు మాత్రమే పూర్తి చేసింది.



## టూరిజం హబ్ లో స్థానం దక్కించుకున్న కోట గుళ్ళు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించక మరుగునపడి శిథిలావస్థకు చేరుకున్న కోట గుళ్ళు ఆలయం నేడు కేంద్ర ప్రభుత్వం సాస్కి పథకం లో రామప్ప తో పాటు అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు రూ. 73,74 కోట్లు కేటాయించింది. దీంతో కేంద్ర పర్యాటక శాఖ నూతనంగా తయారు చేసే టూరిజం హబ్ లో కోట గుళ్ళ కు స్థానం దక్కింది.

## కోట గుళ్ల లో సాస్కి స్కీమ్ లో చేయనున్న పనులు ఇవే..

స్కల్ప్చర్ గార్డెన్, కొత్త రకమైన పరికరాలతో పిల్లల ఆట స్థలం, పార్కింగ్ ప్రాంతం, సీలింగ్ మండపం, సీటింగ్ బెంచీలు, తాగునీరు, డస్ట్ బిన్లు, సంకేతాలు, ఆన్-సైట్ ల్యాండ్స్కేపింగ్. ఆన్సైట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్. తదితర పనులు చేయనున్నారు.

## గణపసముద్రం సరస్సు కట్ట సుందరీకరణ కోసం

గణపసముద్రం సరస్సులో సెక్యూరిటీ, ఎంట్రన్స్ గేట్, పార్కింగ్ ప్రాంతం. అడ్మిన్, రెస్టారెంట్, వాష్రూమ్లు, లేక్ వ్యూ వాక్వే. పిల్లల ఆట స్థలం, లేక్ వ్యూ కాటేజీలు. 6ఎమ్ వెడల్పు గల సిసి రోడ్, నిర్మాణం మెడ్ ల్యాండ్స్కేపింగ్తో పాదచారుల మార్గం, లేక్ వ్యూ.పాయింట్, ఫ్లోటింగ్ జెట్టీ ,బోటింగ్ పాయింట్. ఏర్పాటు చేయనున్నారు.

## మరిన్ని నిధులు తెస్తాం టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి నియోజకవర్గంలో చాలా పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. వాటి అభివృద్ధికి ఇప్పటికే పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాం ముఖ్యంగా కోటగుళ్ళు, గణప సముద్రం సరస్సు పాండవుల గుట్టలు ,మైలారం సున్నపు గుహలు, నాపాక దేవాలయం తో పాటు కోటంచ దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం ప్రస్తుతం మంజూరైన నిధులే కాకుండా మరిన్ని నిధులు తెచ్చి ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్పని కలుపుకొని గణపురం మండలం గాంధీనగర్ నుండి జంగాలపల్లి వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించనుంది.

# కొన్నే చేశాం ...అన్ని చేస్తాం...



మొదటి పేజీ తరువాయి..

నాయక్,మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ లతో కలిసి కురవి మండలం కందికొండ లో సుమారు 125 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా పాఠశాలల భవన సముదాయం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ అక్షర నిధులు గా సమీకృత గురుకులాల నిలుస్తాయని ఆయన అన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న సమీకృత గురుకులాలు విద్యావ్యవస్థ మరింత బలోపేతానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యా, వైద్యానికి . పెద్దపీట వేస్తున్నారని ఆయన అన్నారు.నిరుపేద విద్యార్థులకు కార్పొర్పొరేట్ స్థాయి విద్యనందించాలనే లక్ష్యంతో కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా సమీకృత గురుకులాలు నిర్మాణం జరుగుతున్నట్లు మంత్రి తెలిపారు. సుమారు 26 ఎకరాల విస్తీర్ణంలో అన్ని విద్యాలయాలు ఒకే చోట ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక స్పృహ, క్రీడలు,ప్రతి క్యాంపస్లో తరగతి గదులు, ల్యాబొరేటరీలు కాకుండా.. కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్పోర్ట్స్, అధునాతన హంగులతో నిర్మాణం కానున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజల ప్రభుత్వం.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం అని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతుబంధు, పథకాలు అమలు చేస్తూ రాష్ట్రంలో పండిన ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేస్తూ సన్న రకాలకు 500 బోనస్ తో పాటు రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం సంబంధించి 24 గంటల లోపే రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి పేదవారి కలలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి 5 లక్షల రుణం సదుపాయం కల్పిస్తూ ప్రతి ఒకరికి సొంతింటి కలను సాకారం సహకారం చేస్తుందని అందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ఐటీడీఏ, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. సర్వ మతాలు, కులాలకు అతీతంగా అత్యున్నత ప్రమాణాలతో విద్యా బోధనలు అందించడం కోసం ప్రత్యేక నిధులు కేటాయించదన్నారు.





ప్రభుత్వం విద్య, వైద్యం, అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా పనులు చేయడం జరుగుతుంది అన్నారు.రైతు సంక్షేమం, మహిళా సాధికారిక, ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉచిత బస్సు సర్వీసు, పేద విద్యార్థులకు భారం కాకుండా మెస్ చార్జీలు పెంచడం, క్షేత్రస్థాయిలో గ్రామీణ పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.సంవత్సర కాలంలో ప్రభుత్వం అనేక పథకాల అమలకు శ్రీకారం చుట్టిందని అన్నారుకార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మచారి,ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఆర్డీఓఅధికారులు సంబంధిత శాఖాధికారులు తదితరులున్నారు.

# క్రీడాకారులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తాం







## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రి కళాశాల భవన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల, డిసెంబర్ 08, సూర్య న్యూస్, క్రీడాకారులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం అధికారులతో కలిసి పరకాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రి కళాశాల భవన స్థలాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, మార్క ఉమా రఘుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, నడికుడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్, గడ్డం శివకుమార్, దార్న వేణు , మంద నాగరాజు, చందుపట్ల రాఘవ రెడ్డి, బొచ్చు భాస్కర్, , బాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా ప్రజాప్రతినిధిని అవమానిస్తరా..!

కురవి డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): గిరిజన మహిళ ప్రజాప్రతినిధిని డోర్నకల్ నియోజక వర్గంలో ప్రభుత్వం చేపట్టిన అధికార అభివృద్ధి కార్యక్రమాలకు మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ను ఆహ్వానించక పోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కురవి మండలం గుండ్రతి మడుగు పెద్ద తండా లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ప్రభుత్వం పై మండిపడ్డారు. మహబూబాబాద్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్సీ గా ఉన్న మాజీమంత్రి ని అయిన నన్ను కనీసం ఆహ్వానించలేదని అన్నారు. గిరిజన మహిళగా, ఈ.. ప్రాంతానికి దశాబ్దాల కాలంగా ప్రాతినిధ్యం వహిస్తున్న గిరిజన ప్రజాప్రతినిధిగా వ్యక్తిగతంగా నాకు., మా.. సమాజానికి అందరికీ జరిగిన అవమానంగా భావిస్తున్నానని అన్నారు.తన స్వంత జిల్లాలో జరుగుతున్న కార్యక్రమానికి వచ్చిన మంత్రి యంపిగానీ, ఎమ్మెల్యే గానీ, జిల్లా అధికారులు గానీ కనీసం మాజీ మంత్రి ఎమ్మెల్సీ నైనతనకు సమాచారం ఇవ్వకపోవడం ఏం..సంస్కారమో సమాధానం చెప్పాలని సత్యవతి రాథోడ్ అన్నారు.తప్పు జరిగిందని భావిస్తే క్షమాపణ చెప్పాలని ఆవిడ అన్నారు.గాలి కార్యక్రమాలు చేస్తే ఎలా ప్రజలు ప్రతి అంశాన్ని గమనిస్తున్నారని ఆవిడ అన్నారు. హైదరాబాద్ లో తమ పార్టీ సమావేశం ఉన్నప్పటికీ, ఈ.. నియోజకవర్గ బిడ్డగాఈ..ప్రాంతంపై ఉన్న అభిమానంతో, బాధ్యతతో వచ్చానని ఆవిడ అన్నారు. కానీ తనను ఆహ్వానించకుండా తనకుచేసిన అవమానాన్ని ప్రతి ప్రజాస్వామ్యవాది తీవ్రంగా ఖండించాలని అన్నారు.స్పీకర్ దృష్టి కి తీసుకెళ్ళి ఖచ్చితంగా లిఖిత పూర్వకంగా పిర్యాదు చేస్తామని తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ పరకాల అసెంబ్లీ జనరల్ సెక్రెటరీగా కొల అరుణ్ గౌడ్



గీసుగొండ డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ లో ని పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన పరకాల అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ కోల అరుణ్ గౌడ్ ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో గీసుగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

## సరిహద్దు గ్రామీణ అటవీ ప్రాంతాలలో

# పోలీసుల విస్తృత తనిఖీలు

### ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్

ఏటూరునాగారం డిసెంబర్ 8.మేజర్ న్యూస్ సూర్య: సరిహద్దు గ్రామీణ అటవీ ప్రాంతాలలో ఏటూరు నాగారం ఎస్త్స తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఆది



వారం సివిల్. సిఆర్పిఎఫ్. ప్రత్యేక బలగాలతో పోలీసుల విస్తృత తనిఖీలు.



నిర్వహిస్తున్నారు.మావోయిస్టుల వారోత్సవాలు నేడు చివరి రోజు కావడం.చల్పాక అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్ ను నిరసిస్తూ మావోయిస్టులు బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టులు ప్రతీకార చర్యలకు పాల్పడే అవకాశం ఉండడంతో ముందస్తు చర్యల్లో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు పోలీస్ బలగాలు పెద్ద ఎత్తున మొహరించి తెలంగాణ చతిస్గడ్ సరిహద్దు ప్రాంతాలు రొయ్యూరు అటవీ గ్రామీణ ప్రాంతాలు. ముల్లకట్ట వంతెన జాతీయ ప్రధాన రహదారిపై విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు . సరిహద్దు పరిసర గ్రామాలు. గుత్తి కోయ గుడాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలను ముమ్మరం చేశారు. మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండు . ప్రధాన రహదారిపై వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహన ధ్రువీకరణ పత్రాలు. వారి గుర్తింపు కార్డులను. పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకుంటూ. అనుమానితు లను అదుపులో తీసుకొని విచారించి వదిలేస్తు న్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ .సిఆర్పి ఎఫ్ ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు



# కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తా

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### మార్నింగ్ వాక్ లో సమస్యలను

### అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రేవూరి



పరకాల, డిసెంబర్ 08, సూర్య న్యూస్, కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రాజధాని టీ స్టాల్ , సిఎస్ఐ స్కూల్, కూరగాయాల మార్కెట్ , భూపాలపల్లి రోడ్డు వరకు మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి కూరగాయల మార్కెట్ , వీధి వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అశీర్వదించాలని కోరారు. కాలనీల్లో ప్రధానంగా నీటి, డ్రైనేజీ, రోడ్డు తదితర పనులను , సమస్యలను గుర్తించడం జరిగిందని తెలిపారు. సమస్యలన్నింటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





### మంగళవారం నుండి ఐలోని మల్లన్నకు సుధావలి వర్ణ లేపనం



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య డిసెంబర్ (8 )హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయ కాలంలో కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి వారు భక్తులకు ఐలోని మల్లనగా దర్శనమిస్తున్న స్వామివారు జనవరి మాసంలో మొదలయ్యే బ్రహ్మోత్సవాల సందర్భంగా 2025 జాతర ఉత్సవాలకు ముందుగా శ్రీ స్వామివారికి ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా సుధావలి వర్ణ లేపనం (రంగులు అద్దడం) కార్యక్రమం నిర్వహించుతున్నందున 10.12.2024 నుండి 15.12. 2024 వరకు స్వామివారి యొక్క దర్శనము, ఆర్జిత సేవలు నిలిపి వేయడం జరిగినది. తదుపరి 16.12.2024 సోమవారం రోజున దృష్టి కుంభంతో శ్రీ స్వామివారి దర్శనాలు కల్పించడం జరుగును కావున ఇట్టి విషయాన్ని గమనించగలరని భక్తులకు దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్ ముఖ్యార్చకులు పాతర్లపాటి శ్రీనివాస్ అయినవోలు మధుకర్ శర్మ తెలిపారు,

# పేద వారి కష్టమే నా వృత్తి

### గొంతులో ప్రాణం ఉన్నంతవరకు పేదల కోసమే కష్టపడతా

### ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

శాయంపేట, డిసెంబర్ 8, ( సూర్య న్యూస్) : నియోజకవర్గంలో ని పేదవాని కష్ట మే వృత్తిగా మలచుకున్నానని, గొంతులో ప్రాణం ఉన్నంతవరకు పేదల కోసమే కష్టపడతానని, నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ముందుండి కష్టాలను కడతీరుస్తానని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ళు, మహిళల బోనాలతో డిజె సౌండ్స్ నడుమ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఆరు గ్యారెంటీ పథకాలలో ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ గ్యారెంటీ పథకాలను అమలు చేయడమే కాక 21,700 కోట్ల రుణమాఫీ ని చేసామని అన్నారు. సన్నధాన్యానికి 500 బోనస్ చెల్లిస్తున్నామని, ఉగాది నుండి రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 4 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, శాయంపేట ఆత్మకూరు రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు వారం రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తానని అన్నారు. గత ఎమ్మెల్యే గాంధీనగర్లో భూములను లీజుకు తీసుకోగా, వాటిని రద్దు చేసి విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇండస్ట్రీల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, అవి పూర్తయితే అందరికీ ఉపాధి లభిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో చేసిందేమీ లేదని, జిఎస్టి పేరుతో పేదలపై భారం మోపిందని విమర్శించారు. తాను



పాలకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని, అవినీతికి పాతర పెడతానని, పేద వారి కష్టమే నా వృత్తి అని, గొంతులో ప్రాణం ఉన్నంతవరకు పేదల కోసం కష్టపడతానని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను బలపరిచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, నాయకులు బోనెపల్లి రఘుపతి రెడ్డి, మారపల్లి రవీందర్, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, చల్లా చక్రపాణి, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, వెంకట రాజిరెడ్డి, కుమారస్వామి, రాజిరెడ్డి, ప్రకాష్ రెడ్డి, నాగరాజు, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మీసేవా కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ప్రజాపాలన విజయోత్సవాల ర్యాలీని

### జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 08 ,మేజర్ న్యూస్ సూర్య: మీసేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా 8వ రోజు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో ఆదివారం వరంగల్ మీ సేవా ఆధ్వర్యంలో పోచమ్మ మైదానం నుండి ఎంజిఎం వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన వందలాది మందికి మీసేవా కేంద్రాల ద్వారా రెవెన్యూ శాఖ 250కు పైగా అందిస్తున్న సేవలను ప్రజలు, రైతులు, విద్యార్థులు వినియోగించు కోవాలని అన్నారు.కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్ కుమార్, మీసేవా, ఈ సేవా ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.









## ఐలోని మల్లన్న ను దర్శించుకున్న బాల బ్రహ్మానంద సరస్వతి





ఐనవోలు మేజర్ న్యూస్ సూర్య డిసెంబర్ (8) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో నైమి



శారణ్య పీఠాదిపతులు పూజ్య శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి వారిచే ఆదివారం శ్రీ శివ లీలామృతం గురించి ప్రవచనం చెప్పడం జరిగింది ,ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్,ఐనవోలు మధుకర్ శర్మ అర్చక సిబ్బంది భక్తులు పాల్గొన్నారు,

# కొనుగోలు కేంద్రాల్లో దళారుల దర్జా



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 8 సూర్యా మేజర్ న్యూస్ : ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో దళారులు నేరుగా రైతుల వద్ద వడ్లను కొంటున్నారు. ప్రభుత్వం 20 రోజులు క్రితం అట్టహాసంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. కానీ, ధాన్యం కాంటా చేయడం లేదు. ఇదే అదునుగా భావించిన దళారులు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వచ్చి దళారులు ధాన్యం తూకం వేస్తున్నారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. మండలంలోని కొనుగోలు కేంద్రంలో దళారులు ధాన్యాన్ని కొనుగోలు చేసి లారీల్లో తరలించారు. ఇప్పటికైనా కొనుగోళ్లు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### ధాన్యం దళారుల పాలు

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లలో ధాన్యాన్ని సేకరించడం లేదు. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. తప్పేది లేక రైతులు దళారులకు వడ్లను అమ్ముకుంటున్నారు. గ్రామం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఆదివారం రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాల్లో త్వరగా కాంటా పెట్టాలని రైతులు కోరుతున్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం

### నార్లాపూర్ లో సీఎం కప్ క్రీడోత్సవాలు

### నార్లాపూర్ జిపి స్పెషల్ ఆఫీసర్ విద్యాసాగర్



తాడ్వాయి డిసెంబర్ 08మేజర్ న్యూస్ సూర్య : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని నార్లాపూర్ జిపి స్పెషలాఫీసర్ విద్యాసాగర్ అన్నారు. ఆదివారం గ్రామ స్థాయి సీఎం క్రీడోత్సవాలు ప్రభుత్వ జెడ్ పి ఎస్ ఎస్ ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా మానసికంగా దోహదపడతాయని గ్రామ స్థాయిలో గెలిచిన క్రీడా కారులను మండల స్థాయి క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అజ్మీర ధర్మేందర్, జెడ్పిఎస్ఎస్ పి ఈటి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పోరుబాట మరువని యువనేత

### తండ్రి నడిచిన బాటలోనే తన పయనం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా ఎన్నికైన గ్యానం వాసు





వెంకటాపురం నూగూరు డిసెంబర్ 8 సూర్య మేజర్ న్యూస్ : 1996 సంవత్సరంలో విద్యార్థిగా ఎస్ఎఫ్ఐ జెండా పట్టి పోరుబాటలో అడుగుపెట్టిన గ్యానం వాసు నేడు సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా, వెంకటాపురం మండల కార్యదర్శిగా బాధ్యతల్లోకి వచ్చాడు,ఉమ్మడి భద్రాచలం డివిజన్ నాయకుడిగా వెంకటాపురం మండలం సీపీఎం పార్టీ అభి వృద్ధి కి జీవితాంతం కృషి చేసిన అమరజీవి గ్యానం. సారయ్య కుమారుడు గ్యానం వాసుఒకనాడు వారి ఇల్లు పార్టీ నాయకులు ప్రజల రాకపోకలతో కలకలలాడేది ఇంటికి వచ్చే పార్టీ నాయకులు ప్రజలతో ఆ ఇంట్లో నిత్యం పోరాటాలు ఆందోళనలు ప్రజా సమస్యలపై చర్చలు సాగుతుండేవి అలాంటి సమయంలో విద్యార్థిగా ఉన్న వాసు పై సిపిఎం పార్టీ ప్రభావం, పోరాటాల ముద్ర గట్టిగానే పడింది విద్యార్థుల సమస్యలపై పోరాడే ఎస్ఎఫ్ఐ నాయకుల సైతం సారయ్య ఇంటికి వచ్చి పోయేవారు ఆ సందర్భంలోనే వాసుకి ఎస్ఎఫ్ఐ నాయకులతో పరిచయాలు ఏర్పడ్డాయి ఆ పరిచయాలు వాసుని ఎస్ఎఫ్ఐ సంఘానికి వెంకటాపురం మండల నాయకుడిని చేసి అనేక పోరాటాలకు విద్యార్థి పోరాటాలకు నాయకత్వం వహించేలా చేసింది పుస్తకాల సమస్య, టీచర్ల కొరత, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం వెంకటాపురం వాజేడు మండలాలలో జరిగిన విద్యార్థి ఉద్యమాలకు వాసు నాయకత్వం వహించాడు ఆనాడు ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన్ నాయకత్వంతో సమన్వయంతో పని చేశారు అలా ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన కమిటీ సభ్యునిగా 1997, 1998లో ఎన్నికయ్యాడు విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహిస్తున్న వాసుకి 2000 సంవత్సరంలో సిపిఎం లో సభ్యత్వం లభించింది ఆనాటి నుండి సిపిఎం పార్టీ రాజకీయ విధానానికి కట్టుబడి ఎర్ర జెండా పోరాటాలను విజయవంతం చేయడంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు వెంకటాపురం మండలంలో యాకన్న గూడెం నుండి బర్లగూడెం వరకు మండలంలోని ప్రతి ఊరిలో అందరికీ తెలిసిన నేతగా ప్రజల మనిషిగా పనిచేసిన అమరజీవి గ్యానం సారయ్య వారసత్వాన్ని కొనసాగిస్తూ పోరుబాటలో ముందుకు సాగుతున్నాడు వాజేడు మండలంలో2003 సంవత్సరంలో ప్రజాశక్తి దినపత్రిక విలేఖరిగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై పలు వార్తలు రాశారు పోరాటాలకు అండగా నిలిచారు 2006వ సంవత్సరంలో సిపిఎం వెంకటాపురం మండల కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు అమరజీవి గుర్రం వెంకటేశ్వర్లు నాయకత్వంలో మండలంలో జరిగిన వ్యవసాయ కూలీ పోరాటాలు జయప్రదం చేయడంలో ముఖ్య భూమిక పోషించాడు 2007 స్థానిక సంస్థల ఎన్నికల్లో వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీలో సిపిఎం పార్టీ తరఫున వార్డు మెంబర్ గా ఎన్నికై ఐదు సంవత్సరాల పాటు పంచాయతీ ఉప సర్పంచ్ గా 11 నెలల పాటు సర్పంచ్ గా పనిచేసే మేజర్ పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు 2013లో డివైఎఫ్ఐ మండల నాయకుడిగా పని చేశారు ఆ తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా పనిచేశారు ఆ సమయంలో కూలి రేట్ల పెంపు ఉద్యమం, పోడు భూముల సమస్య, ఇంటి స్థలాల ఉద్యమాలకు నాయకత్వం వహించాడు 32 గ్రామాలలో 11 రోజులపాటు కూలీల చేత సమ్మె చేయించాడు ఆ సమయంలో ధనిక రైతులు, ఆనాటి అధికార పార్టీ నాయకుల బెదిరింపులను లెక్కచేయకుండా సమ్మెకు నాయకత్వం వహించి రోజుకి 150 రూపాయలు కూలి పెంచడం జరిగింది 2014 సంవత్సరంలో సిపిఎం భద్రాచలం డివిజన్ మహాసభలు వెంకటాపురంలో జరిగాయి ఈ సందర్భంగా జరిగిన భారీ ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయడంలో వాసు క్రియాశీలక పాత్ర నిర్వహించాడు 2014 సంవత్సరంలో సిపిఎం భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యుడుగా ఎన్నికై డివిజన్ కమిటీలు రద్దు అయ్యే వరకు ఆ బాధ్యతలలో కొనసాగారు జిల్లాల విభజన నేపథ్యంలో వెంకటాపురం మండలం మొదట భూపాలపల్లి జిల్లాలో ఆ తరువాత ములుగు జిల్లాలో కలవడంతో ప్రస్తుతం ములుగు జిల్లా సిపిఎం పార్టీలో కార్యదర్శి వర్గ సభ్యుడిగా పనిచేస్తున్నారు భూపాలపల్లి జిల్లా మహాసభలు 2016లో వెంకటాపురంలో విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్యపాత్ర పోషించాడు 2022 సంవత్సరంలో వ్యవసాయ కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై 31 గ్రామాలలో 19 రోజులపాటు కూలిపోరాటం సమ్మె చేయించి 200 రూపాయలు ఉన్న కూలీని 300 రూపాయల వరకు కూలీ రేట్లు పెంచడంలో కీలకంగా వ్యవహరించాడు నాగారంలో వారం రోజులపాటు కూలీల చేత సమ్మె చేయించి 180 రూపాయలు ఉన్న కూలిని 250 రూపాయల వరకు పెంచడంలో ముఖ్యపాత్ర పోషించాడు కార్మిక వర్గ పక్షపాతిగా వ్యవసాయ కూలీలు, పేద రైతులు, వివిధ రంగాల కార్మిక ఉద్యమాలకు వెన్ను దన్నుగా నిలిచాడు 2004 సంవత్సరంలో సున్నం రాజయ్య ఎమ్మెల్యే డాక్టర్ మీడియా బాబురావు ఎంపీగా గెలిపించడంలోను 2009, 2014, 2019,2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పని చేశాడు నమ్మిన సిపిఎం సిద్ధాంతం కోసం తండ్రి నడిచిన పోరుబాటలో కొనసాగుతున్న వాసుకి విద్యార్థి దశ నుండి నేటి వరకు పోరాటాలలో తాను నిర్వహించిన పాత్రను గుర్తించిన సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా, ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా బాధ్యతలు అప్పగించింది భద్రాచలం డివిజన్ అమరవీరుల స్ఫూర్తితో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని వాసు చెప్తున్నాడు యువనేత సారథ్యంలో ఉద్యమాలు ఉధృతంగా సాగాలని ఆశిద్దాం




## హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో

## బంగ్లాదేశ్‌లో జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా ర్యాలీ

భీమదేవరపల్లి డిసెంబర్ 8 మేజర్ న్యూస్ : ముల్కనూర్ గ్రామం లో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బంగ్లాదేశ్లో హిందు వులపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా మరియు బంగ్లాదేశ్ లోని మతోన్మాదుల చేతిలో మృతి చెందిన హిందూ బంధువులకు సంఘీభావంగా ఆదివారం ఉదయం 11 గంటలకు ముల్కనూర్ హై స్కూల్ నుండి ముల్కనూర్ బస్టాండ్ లోని అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి సమన్వయకర్తలు పాల్గొన్నారు, ఈ కార్యక్ర మంలో ముల్కనూర్ గ్రామానికి చెందిన కరుణకంటి రమణ, దొంగల కొమరయ్య, గుండేటి శ్రీధర్, బత్తిని రాంబాబు , కంకల సదానందం బిందు శ్రీనివాస్, త్రిజ్ఞానేశ్, ధర్మన్న, గుడి కందుల అక్షయ్, వాసవి సాయి,దొంగల రణధీర్, బాలాజీ, రాహుల్, పలువురు పాల్గొన్నారు, తర్వాత మీడియా సమావేశంలో కర్ణకంట రమణ మాట్లాడుతూ ఈ దేశంలో హిందువులు సంఘటితం కావా లని హిందువులపై జరుగుతున్న అకృత్యాలు ప్రశ్నించాలని అలాగే హిందూ సంఘటితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామంలోని హిందూ బంధువులు పాల్గొని వారి అభిప్రాయాలు వ్యక్తప్రాయాలు వ్యక్తపరిచారు, బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న సంఘట నలకు తమ సంఘీభావాన్ని తెలుపుతూ ర్యాలీని విజయవంతం చేశారు.



## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ పై పర్వతగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



పర్వతగిరి( డిసెంబర్ 8 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల పద్మనాయక వెలమ సంఘం నాయకులు వరంగల్ జిల్లా పర్వతగిరి పోలీస్ స్టేషన్లో పర్వతగిరి మండల పద్మనాయక వెలమ సంఘం నాయకులు షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ మీడియాలో మాట్లాడుతూ వెలమ కులస్తులరా ఖాబర్దార్ వెలమ కులస్తులపై భౌతిక దాడులకు పాల్పడుతమని, వెలను కులస్తుల పని పడుతమని, వీపు విమానం మోత మొగిస్తామని బహిరంగా వెలమ కులస్తులపై బెదిరింపులకు పాల్పడినారు. ఇతని బెదిరింపులపై వెలమ కుల సామజిక వర్గం మొత్తం మనోభావాలు దెబ్బ తిన్నాయి. ఒక బాధ్యతయుతమైన పదవిలో ఉండి సమాజంలో కులాల శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారులపై విచారణ జరిపి చట్ట పరంగా తగిన చర్యలు తీసుకో వాలని పర్వతగిరి మండల పద్మనాయక వెలమ సంఘం నాయకులు ఎన్నమనేని అశోక రావు,దుగ్యాల వసంత్ రావు,ఎర్రబెల్లి కిషన్ రావు,తక్కలపెల్లి దేవేందర్ రావు,గుజ్జ రామారావు,కరిమిళ్ల దుర్గారావు, మశాడి రాజేశ్వర రావు,ఎన్నమనెని వెంకటేశ్వర రావు,సురినేని విజయ్, తక్కలపెళ్ళి ఉపేందర్,పూర్ణచందర రావు, లక్ష్మణ్ రావు యుగెందర్ రావు,సుధాకర్ రావు,పురుషతంరావు, పిర్యాదు చేశారు

# గర్జిస్తున్న గ్రామ సింహాలు



తరిగొప్పుల డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): తరిగొప్పుల మండలంలో ఏ గ్రామంలో చూసిన విచ్చలవిడిగా కుక్కలు ఉండడంతో గ్రామాల్లోని ప్రజలు భయంతో వనికిపోతున్నారు వీధి కుక్కలు వీరంగా సృష్టిస్తున్న ఏ ఒక్క అధికారి గ్రామ ప్రత్యేక అధికారులు ఏ మాత్రం చొరవ తీసుకోవడం పట్ల గ్రామస్తులు అసహరం వ్యక్తం చేస్తున్నారు మండలంలోని ఏ గ్రామంలో చూసిన పుట్టగొడుగుల్లా విధి కుక్కలు పుట్టుకు వస్తున్న ఏ ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం గమనార్ధం గడిచిన రెండు నెలలో మండలం లోని అక్క రాజు పల్లి గ్రామంలో రెండు నెలల వ్యవధిలో ఏడుగురు వ్యక్తులను కుక్కలు కాటు వేసిన కూడా ఏ ఒక్క అధికారి కూడా నేటి వరకు స్పందించకపోవడం గమనార్ధమని మండల ప్రజలతో పాటు గ్రామస్తులు అధికారుల పైన మండిపడుతున్నారు. ఇది కాక గ్రామాలలో ఉదయం పూట వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు వ్యవసాయ కూలీలు పాదాచారులు వాహనదారులు రోడ్లపై వెళ్ళాలంటే భయతో వానికి పోతున్నారు బడికి కొన్ని గ్రామాలలో వెంటాడి మరి తీవ్రంగా వెంబడిస్తున్నాయి గతంలో కూడా వీధి కుక్కలు స్త్వర విహారం చేసి పలువురిని కరిచాయి. సరదా కోసం చిన్న కుక్క పిల్లలను పెంచుకోవడానికి ఎక్కడ నుంచో తీసుకురావడం, వాటిపై సరదా తీరిపోయాక వీధులలో వదిలేయడం వలన, ఆకలి కోసం అలమటించి పాదసారులను, ద్విచక్ర వాహనదారులను సైతం విచ్చలవిడిగా కరుస్తున్నాయి. మండల వ్యాప్తంగా కుక్కలు వందల సంఖ్యలో వీధుల్లో తిరుగుతున్నాయంటే, యజమానుల నిర్లక్ష్య వైఖరి తోపాటు ఇది కుక్కలు కూడా విచ్చలవిడిగా తిరుగుతూ నలుగురు గాయపరిస్తున్నాయి ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై వెంటనే స్పందించి కుక్కల బెడద లేకుండా చేయాలని, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే భయపడుతున్నారని, వీధి కుక్కలు దారి వెంట కాపలాదారుల్లాగా ఉంటున్నాయని, ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి, శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజానీకం కోరుతున్నారు. రెయిన్బో యూత్ అధ్యక్షుడు అంకం రాజు అక్కరాజు పల్లి గ్రామస్తులు ఇట్టి విషయంపై రెయిన్బో యూత్ అధ్యక్షులు అంకాపు రాజు మాట్లాడుతూ గత రెండు నెలలుగా వీధి కుక్కలు గ్రామస్తులను వెంబడించి సుమారుగా ఏడూగురు వ్యక్తులను గాయపరిచిన కూడా ఏ ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం తెలిపారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారి కోరారు ఇట్టి విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శినీ వివరణ కోరగా మా దృష్టికి మాత్రం ఒక్కరినే గాయపరిచారని చెప్పడం గమనార్ధం.

# గొల్ల కురముల హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమిస్తాం

పర్వతగిరి (డిసెంబర్ 8) సూర్య న్యూస్: హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్య మించాలని, హక్కుల సాధనకై డిసెంబర్ 12న ఇందిరాపార్క్ దగ్గర నిర్వ హించే ధర్నాకు గొల్లకురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల ని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్ల కురుమలకు ఆదివారం రోజున వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సంఘ నాయ కులతో కలిసి వారు ఆవిష్కరించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు, ఎన్నికల సందర్భంలో గొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీ హామీ అని మండిపడ్డారు,రాష్ట్రంలో, జిల్లాలో గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తదనే ఆశతో డిడిలు కట్టి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ లో భాగంగా లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే డీడీలను వాపస్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వందని అసాహనం వ్యక్తిత్వం చేశారు, చీమల బిక్షపతి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి సొసైటీకి మూగజీవాల మేత కోసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని,



ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12న ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాకు గొల్లకురుమలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా నాయకులు చీమల బిక్షపతి,ఆదొండ బిక్షపతి,జంగా మల్లికార్జున, సకినాల వెంకన్న, కత్తుల శ్రీశైలం, మంతుర్తి శ్రీశైలం, మట్ట సతీష్, మధు గాని భాష, జంగ వీరమల్లు, ముక్కెర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలి వర్కర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు డిమాండ్

హన్మకొండ టౌన్, డిసెంబర్ 08, మేజర్ న్యూ సూర్య: హమాలి ప్రథమ మహా సభను ఏఐటియుసి హనుమకొండ జిల్లా కార్యాలయంలో బాల సము ద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వేల్పుల సారంగపాణి అధ్యక్షత వహించారు. ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి మరియు బాల మల్లేశం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తరపున సంతాప సభను బత్తిని సదానందం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు విచ్చేసి మాట్లాడుతూ... ప్రభుత్వం హామాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, వంద కార్మికులను నివారించి స్థానికులకులకు పని కల్పిటనే వరకు హమాలీ బ్రతుకులు మారుటకై నిరంతరం ఏఐటియుసిలో చేరికలు జరిగాయిలు ఏర్పాటు చేయాలి, ఆధార్ కార్డు లాగ హామాలీలకు గుర్తింపు కార్డు ప్రభుత్వం ఇవ్వాలి,10 సంత్సరాలు నిండిన ప్రతి కార్మికులకు రూ.10,000/- పెన్షన్ ఇవ్వాలి, ప్రమాదవశాత్తు హమాలీలు చనిపోతే రూ.20,000 ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి, దహన సంస్కారాలకై సంక్షేమ బోర్డు ద్వారా రూ. 100000 లు ఇవ్వాలి, అంగ వికలాంగులు అయితే 10 లక్షల రూపాయలు ఇవ్వాలి, మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలి, హామాలీ కార్మికులకు ఇంటి స్థలం 62 గజాలు ఇవ్వాలి, ఇండ్లు, డబుల్ బ్రెడ్ రూమ్ లు కట్టి ఇవ్వాలి, హమాలి కార్మికులకు పి.ఎఫ్,




ఈ.ఎస్.ఐ. సౌకర్యం,హెల్త్ కార్డులు ఇవ్వాలి, హమాలిలకు ప్రభుత్వ సబ్సిడీల క్రింద ఉపాధి కల్పించాలి పై సమస్యలను త్వరలో ప్రభుత్వం చొరవ చేసుకొని పరిష్కరించాలని మహాసభలో డిమాండ్ చేయడం జరిగింది..ఈ కార్యక్ర మంలో హనుమకొండ జిల్లా సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు శ్రీనివాస్ , ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్- ధర్మల మూర్తి, సహాయ కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , సహాయ కార్యదర్శి బత్తిని సదానందం, లంక దాసరి అశోక్, ఇల్లందుల రాములు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ సుమారు 200 మంది హాజరైనారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని అమూల్య



పర్వతగిరి (డిసెంబర్ 8 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలకు చెందిన అమూల్య జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందారు .రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు ప్రిన్సిపల్ బి అపర్ణ తెలిపారు. విద్యార్థిని అమూల్యను పి ఈ టి స్రవంతి మమతలు ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి (డిసెంబర్ 8 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండలానికి చెంది కల్లెడ గ్రామం మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్ నూతనంగా వరంగల్ పరిసర ప్రాంతాల్లో గృహ నిర్మాణం తీసుకున్నారు ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గృహప్రవేశానికి హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు . ఆ తదుపరి చిన్నపాక శ్రీనివాస్ శాలువా తో సత్కరించారు

## బ్రహ్మకుమారీస్ చేస్తున్న పనులు గర్వకారణం ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య: బ్రహ్మకుమారిస్ చేస్తున్న పనులు గర్వకారణమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.భూపాలపల్లి పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ప్రజాపిత బ్రహ్మకుమారీస్ నూతన భవన నిర్మాణ పను లకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక మానవ జీవితంలో ఆధ్మాత్మికత, శాంతి తప్పనిసరి అని అన్నారు. అందుకు సమాజాన్ని శాంతి మార్గంలో నడిపించేందుకు బ్రహ్మకుమారీస్ చేస్తున్న పనులు గర్వకారణం అని అన్నారు. మౌంట్ అబూ(రాజస్థాన్ రాష్ట్రం) తరువాత మన హైదరాబాద్ లో బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ ఉండటం గొప్ప విషయం అన్నారు. బ్రహ్మకుమారీస్ భవన నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు.











## నాటకమే ఊపిరిగా

# మారేడోజు ప్రయాణం


- 65 ఏళ్ల వయసులోనూ నాటకంపై తగ్గని ఆసక్తి
- నక్షత్రకుడు,రాముడు,కృష్ణుడు, ఆంజనేయుని పాత్రలతో గుర్తింపు
- నాటకాలతో సమాజానికి సందేశాలు ఇవ్వడమే లక్ష్యం
- ప్రమాదంలో గొంతు తెగినా చెదరని సంకల్పం
- ఇప్పటివరకు 200 కు పైగా నాటకాలు వేసిన చారి
- వృద్ధ కళాకారులకు పెన్షన్ ఇవ్వాలి
- యువ కళాకారులను నాటకరంగంలో ప్రోత్సహించాలి
- జిల్లా,రాష్ట్రస్థాయిలో మారేడోజుకు పలు అవార్డులు, సన్మానాలు
- ఉమ్మడి జిల్లా రంగస్థల పద్య నాటక కళాపరిషత్ అధ్యక్షులు-మారేడోజు సదానందా చారి(ఓంకార్ గార్డెన్ ఓనర్)




గీసుగొండ డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): నాటకం అంటే అతనికి ప్రాణం.65 ఏళ్ల వయసులోనూ ఆయన తన నాటకంతో అబ్బురపరుస్తాడు.ఏ పాత్ర అయిన అవలీలగా చేస్తూ అందరిని ఆకట్టుకుంటారు. అతనే గీసుగొండ మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన సదానందా చారి.1951లో మల్లికాంబ-కేదారేశ్వర చారి దంపతులకు జన్మించారు.తండ్రి కేదారేశ్వర చారి హార్మోనిస్టుగా, చిన్నాన్న బ్రహ్మయ్య పౌరాణిక నటుడుగా గ్రామంలోని యువకులను చేరదీసి శిక్షణ ఇచ్చేవారు. వారి రిహార్సల్స్ చూస్తూ సదానంద చారి సైతం పౌరాణిక నాటకాలపై మక్కువ పెంచుకున్నారు.గత 49 ఏళ్లుగా వరంగల్ జిల్లా పద్య నాటక రంగస్థల కళా రంగంలో మారెడోజు కొనసాగుతున్నారు. హార్మోనిస్టుగా, దర్శకుడిగా,పద్య నాటక పోటీల నిర్వాహకుడిగా యువ కళాకారులకు శిక్షణ ఇస్తూ ఎందరో నూతన కళాకారులను తయారు చేస్తూ, ఎంతో మంది కళాకారులకు సదానందా చారి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సదానంద చారి పదహారేళ్ల వయసులోనే నాటకాలతో తన చరిష్మా చూపించారు.1972లో లవకుశ నాటకంలో లవుడి పాత్రతో రంగస్థలం నటుడుగా పరిచయం అయ్యారు.సారంగధర నాటకంలో చిత్రాంగిగా, బాలనాగమ్మ నాటకంలో మాణిక్యాల దేవిగా స్త్రీ పాత్రలో ఆకట్టుకున్నారు. 1975లో ప్రముఖ పౌరాణిక నాటకాల గురువు వి ఎల్.పటేల్ వద్ద శిక్షణ పొంది,1972లో వడ్రంగి వృత్తి పని కోసం చంద్రయ్య పల్లి నుంచి వరంగల్ నగరానికి వచ్చి రామన్నపేట ప్రాంతంలో ఆయన విశ్వకర్మ నాట్యమండలితో తన ప్రస్థానాన్ని ప్రారంభించి పద్య నాటక రంగంలో నేడు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారు.కాగ 1995లో రోడ్డు ప్రమాదంలో సదానంద చారి కి గొంతుకు తీవ్ర గాయం కావడంతో మాట రాదని డాక్టర్లు తెలిపారు. అయిన కొన్నిరోజుల తరువాత తన సంకల్పంతో ముందుకు వెళ్తూ పద్య నాటకంలో యువకులకు స్ఫూర్తిగా నిలిచారు.

## సన్మాన సత్కారములు

1990 లో పోతన విజ్ఞాన పీఠంలో అర్జున అవార్డు గ్రహీత జె.పిచ్చయ్య, జె.కృష్ణమూర్తి లచే సన్మానం. 1995లో శ్రీ రామాంజనేయ యుద్ధం నాటకంలో శ్రీరామ పాత్రకు ప్రజాకవి కాలోజీ నారాయణరావు చే ప్రశంసలు.2008లో శ్రీ వెంకటేశ్వర నాట్య కళాపరిషత్ తిరుపతి లో వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శనలో దర్శకత్వానికి సన్మానం .2008లో డాక్టర్ నేరెళ్ల వేణు మాధవ్ ప్రాంగణంలో నగర మేయర్ చే సన్మానం.2009లో శ్రీనివాస నాట్యమండలి నెల్లూరు తిరుపతి లో సన్మా నం. 2010లో ఉస్మానియా కల్చర్ అసోసియేషన్ త్యాగరా రాయగన సభ లో టూరిజం శాఖ డైరెక్టర్ బుర్ర వెంకటేశం,ఐఏఎస్ లా చే సన్మానం .2010లోతెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వాకాటి కరుణ,డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ చేతుల మీదుగా కందుకూరి వీరేశలింగం పంతులు అవార్డుతో పాటు పదివేల నగదు,మెమోంటో అందుకున్నారు. హైకోర్టు జడ్జి ఎల్.నరసింహ రెడ్డి చేతుల మీదుగా పోతన విజ్ఞాన పీఠంలో సన్మానం.2013







సంవత్సరంలో కాకతీయ ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ చే సన్మాన పత్రం.2014లో ఆత్మబంధు హెల్పింగ్ ఫౌండేషన్ కరీంనగర్ కళాభారతిలో ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ చేతుల మీదుగా జయశంకర్ అవార్డు అందుకున్నారు.2016లో మచిలీ పట్నంలో పౌరాణిక నాటక రత్న అభివృద్ధి ప్రధానం.2017లో హైదరాబాద్ రవీంద్ర భారతి లో భారత్ సెంట్రల్ ట్రేడ్ యూనియన్, పీపుల్స్ ఫ్రంట్ భారత్ ఆద్వర్యంలో బీసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా 'కల్చర్ సేవ రత్న' పురస్కారం.2017లో పోతన విజ్ఞాపీఠంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పద్య నాటక కళాశాల వాచి సన్మానం,2017లో పోతన విజ్ఞాన పీఠం ఆద్వర్యంలో డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్, డాక్టర్ బండ ప్రకాష్, నమిలికొండ బాలకిషన్ రావు,బన్న ఐలయ్య ' కళాపిపాసి ' అవార్డు, 2017లో విశాఖపట్నం కళాభారతిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ చేతుల మీదుగా 'ప్రతిభా రత్న ' అవార్డు.2018 లో పోతన విజ్ఞాపీఠంలో సురభి పురస్కారం,2023 వరంగల్ లో శేఖర్ బాబు స్మారక అవార్డుతో పాటు మరెన్నో అవార్డులు,రివార్డులు సాధించారు.

## సామాజిక సేవలో మారేడోజు.

1995లో వరంగల్ లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులుగా,2000 నుంచి 2005 వరకు ఇండస్ట్రియల్ మున్సిపల్ కార్పొరేషన్ డైరెక్టర్ గా,2010 నుండి ఐటిఐ డెవలప్మెంట్ కమిటీ సభ్యునిగా ,2010 నుండి పోతన విజ్ఞాన పీఠం జాయింట్ సెక్రటరీగా, 2019 జనవరిలో తెలంగాణ రాష్ట్ర వృద్ధ కళాకారుల పెన్షనర్స్ అసోసి యేషన్ వ్యవస్థాపక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తాజాగా తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య గౌరవ సలహాదారులుగా ఉన్నారు.

## పద్య నాటకాలను ప్రభుత్వం గుర్తించాలి

అంతరించిపోతున్న పద్య నాటకాలను ప్రభుత్వం ప్రోత్సహించి శిక్షణ ఇప్పించాలని కోరారు. నాటకాలు వేసే కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి సంబంధించి వేషధారణకు కిట్లను అందచేయాలని,రంగస్థలం కళాకారులకు అన్ని వసతులతో ఆడిటోరియం ఏర్పాటు చేయాలని కోరారు.



# మార్కెట్ సాక్షిగా తడిసిన ధాన్యం



## అకాల వర్షంతో అన్నదాతల ఇక్కట్లు

చిట్యాల, డిసెంబర్ 8 మేజర్ న్యూస్: ఆరుగాలం కష్టించి చేతికిచ్చిన పంటను అమ్ముకుందామని మార్కెట్ కు తీసుకొస్తే అకాల వర్షంతో ధాన్యం తడిసి ముద్దయింది. గత 20 రోజుల నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డు కు పలువురు రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చారు. రైతుల సౌకర్యార్థం కోసం పలు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొలువుల కేంద్రాలను ప్రారంభించారు. కాని తేమ పేరుతో కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడంతో అకస్మా త్తుగా వచ్చిన వర్షంతో దాన్యం తడిసి పోయింది. కనీసం పర్దాలు ఇస్తే ధాన్యంపై కప్పుకునే వాళ్ళమని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్ సిబ్బంది నిర్లక్ష్యం తమ కొంప ముంచిందని మండల కేంద్రానికి చెందిన ముసాపురి రవీందర్, సంకోజ్ మొగిలి, ఉప్పుల కిరణ్, పిట్టల సమ్మయ్య, ఉప్పుల రవి, చిలుముల శ్రీనివాస్, కట్కూరి రవి తదితర రైతులు మండి పడ్డారు. ధాన్యాన్ని నింపడానికి భార్దాన్ సంచులు కూడా ఇవ్వ కుండా నిర్లక్ష్యం చేశారని ధాన్యం తడిసిన అనంతరం పట్టాలు ఇవ్వడంతో చేతులు కాలినాక ఆకులు పట్టుకున్నట్టుగా చందంగా ఉందని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు



స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చాటిన ఆదర్శ విద్యార్థులు




కాటారం, డిసెంబర్ 08, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సైన్స్ ఫెయిర్ లో మూడు విభాగాల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. సైన్స్ విభాగం లో మహిళల భద్రత కోసం ప్రత్యేక పరికరాలు రూపొందించిన అంజు శ్రీ, అభినవి, మల్టీపర్పస్ అగ్రికల్చర్ మిషన్ ను తయారుచేసిన అద్నాన్, గోవర్ధన్ లు ద్వితీయ స్థానంలో నిలిచారు. మాథ్స్ విభాగంలో తేల్స్ సిద్ధాంతంతో సిరి చందన, సాయి చరణ్య లు ద్వితీయ స్థానంలో నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఆదర్శ విద్యార్థులు సృజనాత్మకతతో రూపొందించిన ప్రాజెక్టులు అందరి ప్రశంసలు అందుకున్నాయి. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డీఈఓ రాజేందర్, డీఎస్ఓ స్వామిలు సర్టిఫికెట్స్, షీల్ లను అందజేశారు.

మూడు విభాగాల్లో విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిల వడం పట్ల ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపల్ కృషితలు హర్షం వ్యక్తం చేసి సన్మానించారు.



## అంగరంగ వైభవంగా... అయ్యప్ప స్వామి మహా పడి పూజ



పరకాల, డిసెంబర్ 08, సూర్య న్యూస్, పరకాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం అయ్యప్ప మహా పడి పూజ అంగ రంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వామి మాణిక్యం బాబురావు అర్చకత్వంలో ఆలయంలో కుటీరం స్వాములు పడి పూజ నిర్వహించారు. మహా పడి పూజ కార్యక్రమానికి మానసా దేవి ఉపాసకులు లక్ష్మీనారాయణ గురూజీ హాజరైనారు. అయ్యప్ప స్వామలు అధిక సంఖ్య లో తరలి వచ్చి అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో గురు స్వాములు ఎల్లంకి రవీందర్, సూదం రఘువీర్ స్వామి, చంద్రమోహన్, రంజిత్, సాయికుమార్, జగ దీశ్వర్, సాంబశివుడు, వెనిశెట్టి రాజు, వివేక్, శ్రీనివాస్, ఎర్రం రామన్న, శ్రీరాం రవీందర్, భరద్వాజ్, సూర్యదేవర భారత్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వైశ్య సంఘం ప్రముఖులు , యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో టైక్వాండో బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్ నిర్వహణ




భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య:జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం టైక్వాండో బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించినట్లు టైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ కొల్లోజు దిలీప్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి డిస్ట్రిక్ట్ టైక్వాండో అసోసియేషన్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణకే కాకుండా స్పోరట్స్ పరంగా ఉపయోగపడుతుందన్నారు ఈ టైక్వాండో క్రీడ ద్వారా 2 శాతం రిజర్వేషన్ స్పోరట్స్ కోట ద్వారా ఉంటుందని చెప్పారు ఈ రిజర్వేషన్ విద్యార్థులకు యువతకు పై చదువులకు అలాగే ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో సంకల్ప ప్రైమ్ స్కూల్ ప్రిన్సిపల్ మూర్తి , వరంగల్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ తిరుపతి , జయశంకర్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహేందర్ యాదవ్ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ షష్టి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి





పరకాల ,డిసెంబర్ 08 ,మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని ప్రసిద్ధి క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీ సుబ్రహ్మణ్య షష్టి జాతర కళ్యాణ మహోత్సవ పూజ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు, నియోజకవర్గ ప్రజలు, భక్తులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, సంఘ పురుషోత్తం, కుక్కల విజయ్, పాలకుర్తి తిరుపతి , బిజెపి నాయకులు, కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేత

వర్ధన్నపేట.డిసెంబర్08(మేజర్ న్యూస్ సూర్య); స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని నిరూపించారు. తమతో పాటు పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. తమతో పాటు చదువుకున్న స్నేహితురాలు వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన పోలిశెట్టి హైమావతి తండ్రి వలిశెట్టి రఘుపతి ఇటీవల అనారోగ్యంతో చనిపోయాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు అందరు కలిసి ఆదివారం వారి గృహానికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. హైమావతి కి తమవంతుగా రూ.15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. తమతో పాటు చదువుకున్న స్నేహితులకు ఎప్పుడు ఇలాంటి కష్టం ఎదురైనా మేమంతా తోడు ఉంటామని భరోసా కల్పించారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో కొండేటి మధు, తుమ్మల శ్రీధర్, గాయాల సుమన్, తోటకూరి శ్రీధర్, గిరిక సురేష్, చందు అశోక్, ప్రవీణ్, గజ్జల రమేష్, సుదర్శన్, మైదం రజిత, మాధవి, ఎండి హసీనా, తుమ్ ఎల్లయ్య, సంకురి శ్రీను, చిన్న ప్రవీణ్, హేమంత్, అయితే రవి, డి అశోక్, దామర రాజు, తదితరులు ఉన్నారు.



## కళాకారుడికి సన్మానం, ప్రశంసా పత్రం

చిట్యాల, డిసెంబర్ 8 మేజర్ న్యూస్: మండలంలోని జడల్ పేట గ్రామ శివారు భీష్మనగర్ కు చెందిన పుట్టకొక్కుల రవీందర్ కు సన్మానం జ్ఞాపిక ప్రశంసా పత్రం అందుకున్నారు. ఆదివారం కరీంనగర్ లో భవాని సాహిత్య వేదిక ఆధ్వర్యంలో డా. వైరాగ్యం ప్రభాకర్ నూరవ పుస్తక ఆవిష్కరణ సభ పురస్కారాల ప్రధానోత్సవం సందర్భంగా సన్మానించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరించిన పుస్తకాలలో కవిగా రాసిన కవితలు మూడు పుస్తకాలలో ముద్రితము అయినాయి. మొదటిది సినీ గేయ రచయిత జ్ఞానపీట అవార్డు గ్రహీత డా. సి నారాయణ రెడ్డి విశ్వాంబరుడు సినారె గురించి, రెండవది సర్వేపల్లి రాధాకృష్ణ గురు పూజోత్సవం సందర్భంగా గురువులకు అక్షరాభిషేకం మూడవది పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా జయ హో పోలీస్ అన్న అనే పుస్తకాలు ముద్రితం అయినట్లు రవీందర్ తెలిపారు. హాస్య బ్రహ్మ తురుమెళ్ళ శంకర్ నారాయణ, సాధనాల వెంకట స్వామి నాయుడు ప్రముఖ కవి నటులు స్వర్ణ నంది అవార్డు గ్రహీత



మల్లిక్, ప్రముఖ కవి సినీ గేయ రచయిత డా. వైరాగ్యం ప్రభాకర్ కవి సమక్షంలో సన్మానం జ్ఞాపిక ప్రశంసా పత్రం అందజేశారు.



## పరకాల ఏసిపి ని మర్యాద పూర్వకంగా కలిసిన బిజేపి నేతలు

పరకాల, డిసెంబర్ 08, సూర్య న్యూస్, పరకాల ఏసిపి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సి. సతీష్ బాబును ఆదివారం బిజేపి పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ , ఓబిసి జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణచారి, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల ఏసిపి ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నేతలు



పరకాల, డిసెంబర్ 08, సూర్య న్యూస్, పరకాల ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన సి. సతీష్ బాబును ఆదివారం కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏసిపి ని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పర్నెం తిరుపతిరెడ్డి, బొజ్జం రమేష్, బొల్లె బిక్షపతి, సదానందం, రవికుమార్, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన యూత్ నాయకులు



పరకాల, డిసెంబర్ 08, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులోని బొచ్చు శంకర్ కుటుంబానికి ఆదివారం యూత్ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. వార్డులో ప్రజలకు ఏ సమస్య వచ్చిన యూత్ గా మేము ముందుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలోయూత్ నాయకులు బొచ్చు అనిల్, బొచ్చు రాజశేఖర్, బొచ్చు రాజు, బొచ్చు చిరంజీవి, కిషోర్,ఆర్. అనిల్ , బొచ్చు కళ్యాణ్, పెరక చరణ్, ఒంటేరు కళ్యాణ్, శశి కుమార్, అభిలాష్, ఈశ్వర్, శ్రీను ,నితిన్ బంటి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు అడ్డాగా.... గంగారం అడ్డ రోడ్డు

## రాత్రిపూట డీజిల్ దందా

## కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతం

## పంచాయతీలకు ఇక్కడ పెట్టింది పేరు

## అధికారుల పర్యవేక్షణ కరువు

## చిలరేగిపోయిన అక్రమార్కులు



కాటారం, డిసెంబర్ 08, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం ఎక్స్ రోడ్ అక్రమార్కులకు అడ్డగా మారిందా అంటే ఇప్పుడు కాదు ఏళ్ల తరబడి అక్రమార్కులదే రాజ్యం అని గ్రామ ప్రజలు అంటున్నారు. గంగారం ఎక్స్ రోడ్ లో కొంచెం డబ్బు, పలుకుబడి, రాజకీయ అండదండలు ఉంటే చాలు ఏమి చేసినా అడిగే వారే ఉండరని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. నీతి నిజాయితీతో బతికే వాడికి గంగారం ఎక్స్ రోడ్డు లో చోటు లేదని అడ్డదారిలో సంపాదించే వారికే అధికారులు పట్టం కడుతున్నారని వాపోతున్నారు. ఎక్స్ రోడ్డులో ఒకటి రెండు కాదు ఏ విషయంలో చూసిన అంతా అక్రమమే.... భూకబ్జాలు మొదలుకొని ఇసుక, మట్టి, గంజాయి, పెట్రోల్ దందా వరకు మూడు పువ్వులు... ఆరు కాయలు అన్న చందంగా సాగుతుంది. ముఖ్యంగా అర్ధరాత్రి జరిగేదంతా కాదు. అక్రమ దందాలు జరుగుతున్న అధికారులకు ఏమాత్రం పట్టింపు, ప్రశ్నించే వాడి గొంతు ఎలా నొక్కాలో అనే ఆలోచన మండల అధికారుల్లో కనిపిస్తుంది తప్ప అవినీతి అక్రమాలను ఎలా అరికట్టాలో అనే ఆలోచన ఏమాత్రం కనపడకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కాటారం, మంథని రహదారి కావడంతో పాటు అన్నారం బ్యారేజ్, ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం మంచిర్యాల జిల్లా లోని చెన్నూర్ ప్రాంతాలకు, ముఖ్యంగా మల్హర్ మండలం తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ గనులకు కలుపుకొని పోయే రహదారి కావడంతో బొగ్గు, ఇసుక కోసం విపరీతమైన వాహనాలు ప్రతిరోజు వచ్చి పోతుండడంతో గంగారం ఎక్స్ రోడ్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. గంగారం ఎక్స్ రోడ్ వద్ద ఇసుక లారీల కోసం ఏర్పాటుచేసిన పోలీస్ చెక్ పోస్ట్ ఉన్నప్పటికీ అక్రమ దందాలు ఆగడం లేదని పలువురు పేర్కొంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా గంగారం




ఎక్స్ రోడ్డు నుండి జీరో రవాణా అధికలోడులతో వందల సంఖ్యలో ఇసుక లారీలు చెక్ పోస్ట్ నుండి వెళుతున్నాయి. అయినా అధికారులకు పట్టింపు ఉండదంటే పొరపాటే. నెలవారి ముడుపులు ఇస్తే చాలు ఏమీ అవసరం లేదు అన్న రీతిలో ఆయా శాఖలు వ్యవహరిస్తున్నాయి. ఎక్స్ రోడ్ వద్ద ఎక్సైజ్ శాఖ ఏర్పాటుచేసిన మద్యం దుకాణం ఉండడం మూలంగా రాత్రింబవళ్లు తేడా లేకుండా ఇతర వ్యాపారాలు సాగుతున్నాయి. కాటారం మండలంలోనే ఎక్స్ రోడ్ రెండవ పట్టణంగా మారి దినదిన అభివృద్ధి చెందుతుంది. మూడు రోడ్డుల కలయిక కావడంతో బేకరీలు, స్వీట్ హౌజ్ లు, కిరాణాలు, హోటల్స్, పంచారు, వాటర్ ప్లాంట్ లు అన్ని రకాల షాపులు నెలకొల్పారు. దీనిని ఆసరా చేసుకున్న కొంతమంది వ్యక్తులు ఇసుక, గంజాయి, బెల్ట్ షాపులు, డీజిల్ తదితర వ్యాపారాలు చేస్తూ లక్షలు ఘటిస్తున్నారు. ఇసుక లారీలు, బొగ్గు టిప్పర్లకు ప్రధాన అడ్డా కావడంతో గత కొన్ని సంవత్సరాల కాలం నుండి రోజుకు లక్షల్లో డీజిల్ దందా నడుస్తుంది. లారీ డ్రైవర్లను, క్లీనర్లను మచ్చగా చేసుకున్న వ్యాపారులు డీజిల్ వ్యాపారంతో పాటు సకల సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆరోపణ వెల్లువెత్తుతున్నాయి. టిప్పర్ల, లారీల డ్రైవర్ లు వాహనాల నుండి డీజిల్ తీస్తూ బంకుల్లో లభించే ధరల కంటే అతి తక్కువ ధరలకు డీజిల్ అమ్మడంతో మినీ పెట్రోల్ బంకులు ఏర్పాడ్డాయి. టిప్పర్లు, ఇసుక లారీలా యజమానులకు లారీ డ్రైవర్లు చేసే డిజిల్ దందాతో వారు నష్టాలకు గురికావడంతో డ్రైవర్లు చేసే డీజిల్ దందాపై దృష్టి సారించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.దినదిన అభివృద్ధి చెందుతున్న రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న భూములు పూర్తిగా లావాను పట్టాలకు చెందినవి కావడం నివాస గృహాలకు, వ్యాపార సముదాయాలకు అణువుగా ఉండటంతో గుంట భూమికి 10 లక్షల పైన ధర పలుకుతుండడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులు భూములు కొనుగోలు చేసి ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. లావాని పట్ట భూములు కావడంతో ఇళ్ల నిర్మాణం చేపట్టేటప్పుడు ఇబ్బందులు గురి చేయడంతో కొంతమంది చట్టాలను తమ చేతుల్లోకి తీసుకొని పంచాయతీలు నిర్వహిస్తుంటారు. కోర్టులు, న్యాయవాదులు ,పోలీసులు ఉన్నప్పటికీ అమాయక ప్రజలు వీరిని ఆశ్రయించడం పరిపాటుగా మారింది..రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న లాభాని పట్టా భూములకు రక్షించాలని, అధికారులందరూ ఒకతాటిపై వచ్చి జరుగుతున్న అక్రమాలను అరికట్టి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని రేగుల గూడెం గ్రామ ప్రజలు కోరుతున్నారు.




# ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

## ఎస్ఎస్ ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం

## జిల్లా జేఏసీ నాయకుడు నీలం బాబు

తాడ్వాయి డిసెంబర్ 08మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని సీఎం ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలని ఎస్ఎస్ (సమగ్ర శిక్ష) ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా జేఏసీ నాయకుడు నీలం బాబు ప్రభుత్వాన్ని కోరారు.మండల కేంద్రంలో ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూగత సంవత్సరం 13/09/2023 న హన్మకొండ లో అప్పటి కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలని కోరారు.ఆ లోపు తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామని వివరించారు.విద్య శాఖలో కంప్యూటర్ ఆపరేటర్లుగా,ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఐఈఆర్పీలు,పిటిఐలు, మెసెంజర్లు ,కేజీబీవీ లలో ని టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది.గత 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో శ్రమ దోపిడికి గురి అవుతున్నామని, ఆవేదన వ్యక్తపరిచారు. తమ శ్రమను గత ప్రభుత్వాలు దోచుకున్నాయని,పెరిగిన నిత్యావసర ధరల వలన బ్రతకలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన, వ్యక్తంచేశారు.భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి - సమాన వేతనం వెంటనే అమలు చెయ్యాలని వేడుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతము శాంతియుత నిరసన కార్యక్రమాలు తెలుపుతున్నామని వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎస్ఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఆయన వెంటని అర్ పి లు కళ్యాణి, రవికుమార్ ,వసంతరావు, నరేష్ ,కంప్యూటర్ ఆపరేటర్ సారయ్య ,మెసెంజర్ రమేష్ , పి టి ఐ స్వామి తదితరులు ఉన్నారు.

## చీమల సందీప్ ను సన్మానించిన బీసీ సంఘం నాయకులు



కాటారం, డిసెంబర్ 08, మేజర్ సూర్య న్యూస్: ఇటీవల ప్రకటించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మంథని నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన చీమల సందీప్ ని బీసీ సంక్షేమ సంఘం కాటారం డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ కుమార్ యాదవులు ఘనంగా శాలువతో సన్మానించారు. ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




## 25 సంవత్సరాల తరువాత కలసిన చిన్ననాటి స్నేహితులు

రాయపర్తి, డిసెంబర్ 8(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల లో ఆదివారం 1998-99 పదవ తరగతి విద్యార్థుల అపూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యాభ్యాసం చేసిన సుమారు 60 మంది విద్యార్థులు పాఠశాలకు చేరుకుని తాము ఆనాడు చదువుకున్న తరగతి గదులు, క్రీడా మైదానము, బ్లాక్ బోర్డులు, పాఠశాల ఆవరణను చూసి భావోద్వేగానికి గురయ్యారు. చిన్నతనంలో తాము విద్యాభ్యాసం చేసిన విధానాలు, చేసిన అల్లరి, కొంటె పనులను గుర్తుకు తెచ్చుకొని పాత జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

అనంతరం ఆనాటి గురువులు బిల్లా విజయలక్ష్మి, ఎన్నం రాంనర్సయ్య, రఘునందన్ రెడ్డి, కొయ్యడ వాసంతి, పాకాల చంద్రశేఖర రావు, కొల్లూరి డానియల్ లను పూలమాలలు, శాలువాలు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అప్సర్ పాష, మచ్చ రమేష్, గారె సంపత్, శ్రీనివాస్, ఖలీల్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్17 న పెన్షనర్స్ డే వేడుకలు

### రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు వెల్లడి

వరంగల్ ప్రతినిధి డిసెంబర్8 మేజర్ న్యూస్(సూర్య): స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న పెన్షనర్స్ డే వేడుకలు వరంగల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు జి వీరస్వామి,ఎస్ జి పి ఏ టి ఉపాధ్యక్షులు వెలి సోజురామ మనోహర్ వెల్లడించారు.వరంగల్ జిల్లా శాఖ ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం పెన్షనర్స్ కార్యాలయంలో కర్రు సుధీర్ బాబు అధ్యక్షతన జరుగగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి వీరా స్వామి,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ పరిశీలకు లుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో జిల్లాలోని కాశీబుగ్గ, ఖిలా వరంగల్,మట్వాడ,ఫోర్ట్ వరంగల్, వర్ధన్నపేట,నర్సంపేట యూ నిట్స్ కు సంబందించిన ముఖ్య కార్యకర్తల తో పాటు టి.పురు షోత్తం (రాష్ట్ర ఉపాధ్యక్షులు),యస్ రాజయ్య (రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి),యన్ సదానందం (జిల్లా ప్రధాన కార్యదర్శి), యన్ రవీందర్(జిల్లా సహా అధ్యక్షులు) తదితరులు సుమారు 50 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో అన్ని యూనిట్ ల కార్యకర్తలకు జిల్లా శాఖలో ప్రాతినిధ్యం వుండాలని చర్చించడం జరిగింది. అట్టి కార్యక్రమాన్ని జిల్లా శాఖ పక్షాన విజయవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నా రు. 2025 డైరీ కి సంబంధించిన ఆవిష్కరణ కార్యక్రమం వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించాలని ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీల ను ట్రెజరీ అధికారులను ఆహ్వా నించాలని సమావేశం తీర్మానించి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన ప్రజాపాలన కాంగ్రెస్తోనే సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగా కళ్యాణి

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 7 (మేజర్ న్యూస్): తెలంగాణలో నేడు నిజమైన ప్రజాపాలన కొనసాగుతుందని, కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా పాలన సాధ్యమైందని అది సంవత్సర కాలంలోనే రుజువైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి అన్నారు. మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహ సెంటర్ లో జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగ కల్యాణి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎలాంటి ప్రాధాన్యత ఇస్తుందో ప్రభుత్వం అమలు చేసే పథకాలే నిదర్శనం అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 లకే గ్యాస్, ఇంకా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ ఉచిత విద్యుత్తు, రైతులకు రెండు లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ లాంటి పథకాలు అమలు చేస్తుందని మంత్రి వర్గంలో మహిళలకు కూడా అవకాశాన్ని కల్పించి మహిళ శక్తి ముందుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సీతక్క ఎంతో మంది మహిళలలకు ఆదర్శంగా నిలుస్తూ, అన్ని రంగాల్లో మహిళలకు పెద్ద పీట వేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మహిళల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు అభివృద్ధి కార్యక్రమాలకు సంతోషంగా ఆదివారం ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరుగుతుంది అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ అఫ్సర్ పాషా, ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, వేంకటాపుర్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను గారు,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్, గోవిందరావు పేట మండల మహిళ అధ్యక్షురాలు మద్దెల నాగమణి, మంగపేట మహిళ అధ్యక్షురాలు నిర్మల, ఏటూరునాగారం మహిళ అధ్యక్షరాలు అమృత, కన్నాయిగూడెం మహిళ అధ్యక్షురాలు చిలకమ్మా, బ్లాక్ కాంగ్రెస్ మహిళ నాయకులు జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.







# హరిపిరాల గ్రామం లో రాష్ట్ర స్థాయి క్రికెట్



క్రీడలను ప్రారంభించిన ఎస్సై జి.ఉపేందర్

తొర్రూరు డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య):క్రికెట్ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని తొర్రూరు ఎస్సై జి.ఉపేందర్ అన్నారు.క్రిస్మస్ వేడుకల సందర్భంగా మండలంలోని హరిపిరాల గ్రామంలో గత 14 సంవత్సరాలుగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ఆదివారం ఎస్సై ఉపేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.క్రీడలతో స్నేహభావం పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని,ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని కోరారు. క్రికెట్ నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకల సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడలు నిర్వహించుకుంటున్నామని, ఈనెల 8న ప్రారంభమైన క్రికెట్ పోటీలు ఈనెల 25న ముగిస్తుందన్నారు. ప్రధమ బహుమతిగా రూ. 30,016, ద్వితీయ బహుమతిగా రూ.20, 016, తృతీయ బహుమతిగా రూ.10, 016, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా రూ.5016, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కు రూ.3016, బెస్ట్ వికెట్ కీపర్ కు రూ.2516, బెస్ట్ బౌలర్ కు రూ.516 బహుమతులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చేతుల మీదుగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల కిషన్ రెడ్డి, బైరుపాక వెంకన్న, యువజన నాయకులు పరుశురాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పై సస్పెన్షన్ వేటు



ఇనుగుర్తి, డిసెంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రేంజ్ పరిధిలోని ఇనుగుర్తి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కొట్టం జనార్ధన్ విధుల నుండి సస్పెండ్ అయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఇనుగుర్తిలోని నార్త్ ఫారెస్ట్ బీట్ లో ప్లాంటేషన్ విఫలం కావడంతో జిల్లా అటవీ అధికారి బత్తుల విశాల్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన బీట్ ఆఫీసర్ ని సస్పెండ్ చేస్తు ఉత్తర్వులు జారీ చేసినట్లు తొర్రూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి రేణుక తెలిపారు.అంతేగాక ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నట్లు సమాచారం.ఇనుగుర్తిలో వరుసగా అటవీ అధికారుల సస్పెన్షన్ అటవీ శాఖలో,ఇటు ఇనుగుర్తి మండలంలో చర్చనియంశంగా మారింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శనను జయప్రదం చేయండి

యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



వరంగల్ ప్రతినిధి డిసెంబర్8 మేజర్ న్యూస్(సూర్య)రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనె గర్వించదగ్గ స్తాయి లో ధాన్యం ఉత్పత్తి అయింది అని,ఆ ధాన్యం కొనుగోలు గొప్పగా చేపడుతున్నామని చెపుతున్న తీరు పట్ల ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగౌని రవి హాస్యాస్పదం వ్యక్తం చేశారు.రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటను తీసుకుని కొనుగోలు కేంద్రాలు, వ్యవసాయ మార్కెట్ లు,ఐకేపీ సెంటర్లకు వెళ్లుతే అనేక కుంటి సాకు లతో కొనుగోలు చేయకుండా బార్దాన్ బస్తాలు ఇవ్వకుండా, సమయానికి కాంటాలు పెట్టకుంట, తాలు పేరుతో, నాణ్యత పేరుతో క్వింటాలుకు ఆరు,ఏడు కిలోల ధాన్యం కట్ చేస్తూ రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని రవి అన్నారు.ఈ పరిస్థుతుల పై సమగ్ర సమాచారం సేకరించి ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకు వెళ్ళటానికి యంసిపిఐ(యు) రాష్ట్ర నాయకత్వం డిసెంబర్ 9 వ తేదీన ఎక్కడి అక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాల ను సందర్శించాలని నిర్ణయించినట్లు యంసిపిఐ(యు) పార్టీ తరుపున రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి తెలియజేశారు.

## చిరుజల్లులకు వరి ధాన్యం తడిసి పోతుంది



వరిధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

అలసత్వం వహిస్తే రైతంగానికి తీవ్ర నష్టం కలుగుతుంది

కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యానికి వెంటనే పట్టాలు సరఫరా చేయాలి

ఏఐకేఎంఎస్ డిమాండ్

బయ్యారం డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య):ధాన్యం కొను గోలు కేంద్రాలలో రైతుల పోసిన ధాన్యానికి వెంటనే పట్టాలు సరఫరా చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు బయ్యారం మండలంలో వెంకట్రాంపురం, బాలాజీ పేట, గొల్లగూడెం,గౌరారం,వినోబా నగర్. కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అనంతరం.వారు మాట్లాడుతూ,గత వారం రోజుల నుండి తుఫాన్ చిరుజల్లులతో రైతులను అతలాకుతలం చేస్తుంది తయారైన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి రైతులు అనేక అవస్థలు పడుతున్నారు తుఫాన్ ప్రభావం కూడా పెరిగే సూచనలు కనబడుతున్నందున కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యానికి పాల్తిన్ పట్టాలు వెంటనే సరఫరా చేసి ధాన్యాన్ని తడిసిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదేనని వారు అన్నారు. ప్రస్తుతం ఏ కొనుగోలు కేంద్రాల్లో కూడా పాలిథిన్ పట్టాలు సరఫరా జరగలేదు మబ్బులు. చిరుజల్లుల వలన కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం వారాల తరబడి ఉన్న ప్రభుత్వం విధించిన తేమశాతం రావడంలేదని వారన్నారు.తాలు మట్టి,తేమ తరుగు పేర్లతో వారాల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఉంచుతున్నారు.ఈ పరిస్థితిని అర్థం చేసుకొని తేమశాతాన్ని తగ్గించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంట పెట్టి. ట్రాన్స్ పోర్ట్ చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. లేనియెడల రైతులు నష్టపోయే పరిస్థితి ఉన్నదని వారు పేర్కొన్నారు.తడిసి రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...

# దశదిన కర్మ లో పాల్గొన్న వేముల నాగరాజు



వరంగల్ ప్రతినిధి డిసెంబర్8 మేజర్ న్యూస్(సూర్య)పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ యజమాని పుప్పాల ధర్మేందర్ యొక్క మాతృమూర్తి స్వర్గీయ పుప్పాల పద్మావతి దశదిన కర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,ప్రముఖ ఫైనాన్స్ వ్యాపారి వడ్డే కోటేశ్వర్ రావు,ధీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేతలు పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.స్వర్గీయ పుప్పాల పద్మావతి వైకుంఠం ప్రాప్తి కలుగాలని వారు కోరారు. అనంతరం వారి కుటుంబసభ్యులను ఓదార్చారు.

# అబద్ధాలు.. మోసాలతో కాంగ్రెస్ పాలన





కాటారం, డిసెంబర్ 08, మేజర్ సూర్య న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదికావస్తుండగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలపై అబద్ధాలు చెబుతూ 66 మోసాలతో పాలన సాగిస్తుందని బిజెపి మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైపాల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో మహాదేవపూర్ నుండి మల్హార్ మండలంలోని నాగులమ్మ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఏడాది పాలనలోని వైఫల్యాలను ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూసల రాజేంద్రప్రసాద్, బొమ్మన భాస్కర్ రెడ్డి, దుర్గం తిరుపతి, ఆత్మకూరి స్వామి యాదవ్, కేతిరి రాజయ్య, తోడే వీరారెడ్డి, చీర్ల బాపురెడ్డి, జిల్లేల శ్రీశైలం యాదవ్, డోలి అర్జయ్య, మంత్రి సునీల్, బొంతల రవి, పెంట మధు, మల్లారెడ్డి, అశోక్ రెడ్డి, రవీంద్ర చారి, కోటన్న, వేణు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



తోరూర్ డిసెంబర్ 8:మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ మండలం గుర్తురు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్ తల్లి ఇటీవల మరణించగా మరియు అదే గ్రామానికి సంబందించిన గ్రామ పార్టీ అధ్యక్షులు రంగయ్య కోడలు ఇటీవల కాలంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను, అదేవిధంగా జీకే తండా గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ తండ్రి చంద్రు మరణించగా వారి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పరామర్శించి సానుభూతి తెలియజేయడం జరిగింది, వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట తోరూర్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, రవీంద్ర చారి, బాలకృష్ణ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆలయాల అభివృద్ధికి సహకరిస్తా

### పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

### మామిడాల యశస్విని రెడ్డి

### ఘనంగా సామూహిక కన్నె స్వాముల పూజ





తొర్రూర్ డిసెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోగల పాటిమీద ఉన్న అయ్యప్ప మందిరం వద్ద ఆలయ అర్చకులు శివ గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉదయం 9.00 గంటల నుండి కన్నె స్వాముల పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం కు స్థానిక ఎమ్మెల్యే ముఖ్యఅతిది గా విచ్చేసి పూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేకంగా తొర్రూర్ లో ఈ కన్ని స్వాములతో గత 30 ఏళ్లుగా పూజ నిర్వహించడం భక్తి భావాన్ని పెంపొందింప జేయడం అభినందనీయం అన్నారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానని అయ్యప్ప ఆశీస్సులతో పట్టణ,నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తా నని ప్రజలకు అయ్యప్ప దీవెన లు ఉండాలని స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, అయ్యప్ప స్వామి వారికి పంచామృతాలు, వివిధ పళ్ళు గంధం, విభూతి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు మంత్రోక్తంగా, స్వామి వారి చరిత్ర, పడిపూజ పడిపాట భజన పాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, మాట్లాడుతూ కన్ని స్వామి అంటే స్వామికి ఎంతో ప్రియం అని మాలిగై పురాత్తమ్మ కు మాట ఇచ్చిన ప్రకారం ఎపుడైతే నా దర్శనం కు మొదటి సారి మాల వేసుకున్న కన్నె స్వామి రాడో ఆ యేడు నిన్ను వివాహం చేసుకుంటా అని మాట ఇచ్చాడని ఇందుకు తార్కానం గా ఆ స్వామి శరంకుత్తి లో కన్ని స్వామి కుచ్చిన బాణంలను చూసి వెనుతిరిగి వెళ్లిపోతడని నాటి నుండి నేటి వరకు ప్రతి యేడు లక్షలాది మంది స్వాములు మాలధారణ చేసుకొని 41రోజులు కఠిన దీక్ష నియమాలు పాటిస్తూ స్వామి అనుగ్రహం కు పాత్రులు అవుతున్నారని అన్నారు. మొదటిసారి అయ్యప్ప మాల ధరించిన కన్ని స్వాములు గురు స్వాములతో పాటు ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య, సీనియర్ స్వాములు,కాంగ్రెస్ నాయకులు సుంచు సంతోష్, హమ్య నాయక్, విజయ్ పాల్ రెడ్డి, కొనుగంటి కృపాకర్ రాజు, బిజ్జాల అనిల్,కిషన్ యాదవ్ ,కందుకూరు హరి ప్రసాద్, నిమ్మల శేఖర్, భక్తులు, సివిల్ స్వాములు,సుమారు వేయి మంది పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

గీసుగొండ డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) ఇద్దరి మధ్యలో మనస్పర్థలు రావడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గీసుగొండలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు గ్రామానికి చెందిన మంద పెద్దులు 65 సంవత్సరాలు అతను గ్రామ పరిధిలోని మహమ్మద్ ఫిరోజ్ యొక్క ఫామ్ హౌస్ లో వాచ్మెన్ గా పని చేస్తున్నాడు.గీసుగొండ గ్రామానికి చెందిన సరిత అందులో కూలి పనికి వెళ్ళేది. పెద్దులు,సరిత గత కొంతకాలంగా ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు.ఈ నెల 6వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు వారి మధ్య మనస్పర్థలు రావడంతో ఫామ్ హౌస్ లో గుర్తుతెలియని పురుగుల మందు తాగాడని,ఈ సమాచారం పెద్దులు కొడుకు మంద రమేష్ కు తెలవగా వెంటనే అతడు తన తండ్రిని చికిత్స నిమిత్తం ఎంజీఎం హాస్పిటల్ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ 7వ తేదీన మరణించినాడని డాక్టర్లు తెలిపినట్లు మృతుడి కొడుకు మంద రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీసుగొండ సీఐ ఎ.మహేందర్ తెలిపారు.

**నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్నూరు కాపు సంఘం నేతలు**

**హాజరైన దనపనేని వెంకటేశ్వర్లు పటేల్, దాసరి నారాయణరావు పటేల్ , సంఘం నాయకులు**



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 08 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పేడు గ్రామానికి చెందిన జొన్నల నాగేశ్వరరావు పటేల్ దంపతుల కుమార్తె వివాహ మహోత్సవానికి ,మున్నూరు కాపు సంఘం కుటుంబాలు తో , పెద్ద ఎత్తున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం వధువు తల్లిదండ్రులు జోన్నల నాగేశ్వరరావు దంపతుల స్వగృహం లో జరిగిన వివాహ మహోత్సవానికి, భద్రాచలం డివిజన్ మున్నూరు కాపు సంఘం కన్వీనర్ ధనప నేని వెంకటేశ్వర్లు పటేల్, సంఘం వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి దాసరి నారాయణరావు, ఉపాధ్యక్షులు జాపతి శ్యామ్ సుందర్ , సీనియర్ సంఘం నాయకులు జక్కుల సమ్మయ్య, జల్లి గంపల లక్ష్మీపతి, ఎస్. సత్యనారాయణ ,వాజేడు సంఘం నాయకులు కాలేశ్వరం హరిబాబు, సుంకరి రవి కిరణ్, పి. శ్రీనివాసరావు, వెంకటేష్ ,రవిశంకర్ ,వెంకటేశ్వర్లు ఇంకా పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతేకాక చుట్టుపక్కల గ్రామాలు కు చెందిన బంధుమిత్రులు పెద్ద సంఖ్యల హాజరై, వివాహ మహోత్సవం లో పాల్గొని అతిధి మర్యాదలు స్వీకరించి, నూతన వధూవరుల ఆశీర్వదించారు. వివాహ మహోత్సవం సందర్భంగా ఉ ప్పేడు గ్రామం లో జొన్నల వారి వివాహ మహోత్సం సందడి నెలకొన్నది.

# వ్యవసాయ మార్కెట్ కొత్త పాలకవర్గం ప్రమాణ స్వీకారం









**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.సీతక్క**

**రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**

**కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తను కాపాడుకుంటాం**

**ఏడాది పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం**

**ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదోడికి న్యాయం జరుగుతుంది**

**మానుకోట వ్యవసాయ మార్కెట్ పాలకమండలి ప్రమాణస్వీకారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 08, మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ప్రజల కోసం ఏమి చేయలేదని. ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్లో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూర్య (సీతక్క) ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతు సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తూ. రైతు రుణమాఫీ తో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ సమయంలో బిఆర్ఎస్. బిజెపి పార్టీల నాయకులు బి టీములుగా ఏర్పడి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కొద్ది రోజుల్లో కూలిపోతుందని. ఇలాంటి మాటలు మాట్లాడిన వ్యక్తులకు ఏడాది పాలన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసుకుని సమాధానం చెప్పిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్క పేదోడికి ఇండ్లు నిర్మించి ఇచ్చారని మంత్రి ప్రశ్నించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే పరిపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో కల్వకుంట్ల రాజ్యాంగాన్ని కొనసాగించాలని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగే విధంగా ప్రతి కార్యకర్త ఇప్పటినుండి కష్టపడి పని చేయాలని. అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని కష్టపడ్డ కార్యకర్తను గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి సుమారు 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవడం కోసం మా ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందని. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన పాలకమండలి రైతుల సంక్షేమం కోసమే నిరంతరం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, కేసముద్రం మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘణపురం అంజయ్య, మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, ఓం నారాయణ లోయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

**అనంతరం నూతన మార్కెట్ పాలకమండలి ప్రమాణ స్వీకారం**

మార్కెట్ చైర్మన్ గా ఇస్లావత్ సుధాకర్ నాయక్. వైస్ చైర్మన్ గా మదన్ గోపాల్ లోయ. మిగతా సభ్యులతో వ్యవసాయ మార్కెట్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి సీతక్క



కేసముద్రం,డిసెంబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కల్వల గ్రామానికి చెందిన కొమ్మాల మల్లారెడ్డి (దివంగత), పద్మజ దంపతుల కుమార్తె శ్వేతా రెడ్డి,కిరణ్ రెడ్డి ల వివాహం ఆదివారం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో జరుగగా రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క హాజరై కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డితో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సతీమణి గంట పద్మ సంజీవరెడ్డి,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,కాంగ్రెస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి,కేసముద్రం విలేజ్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర





శాయంపేట, డిసెంబర్ 8, ( సూర్య న్యూస్ ) : మండల ప్రజల ఆకాంక్ష మేరకు ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇచ్చిన హామీని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఆదివారం 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించి నెరవేర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాయంపేట మండల కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చానని అన్నారు. గతంలో గోడ కూలి ఇద్దరు వ్యక్తులు చావు బ్రతుకుల మధ్య ఉండగా అంబులెన్స్ కోసం ఎదురు చూసి ప్రాణాలను పోగొట్టుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతో 108 అంబులెన్స్ సౌకర్యాన్ని మండలానికి కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మండలానికి అంబులెన్స్ తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి దామోదర నరసింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంబులెన్స్ సౌకర్యాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బియ్యం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, ఆర్డీవో కే నారాయణ,108 వాహన ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, తహసిల్దార్ కే సత్యనారాయణ, ఎంపీడీవో ఫణీంద్ర, డాక్టర్ కృష్ణ సాయి,మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్,ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, బాసాని శాంత రవి, మార్కండేయ, వలి హైదర్, దుబాసి కృష్ణమూర్తి, జంగారెడ్డి,నాగరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంతియాజ్ పై ఆరోపణలు మానుకోవాలి



**- ఎదుగుదల చూసి ఓర్వలేకనే నిందలు**

**- ఒకే కుటుంబంలో మూడు పార్టీలు**

**-- మహిళలను రెచ్చగొట్టి అనవసర రాద్ధాంతం**

వరంగల్ టౌన్, డిసెంబర్ 08, సూర్య న్యూస్, అందరినీ కలుపుకపోతూ డివిజన్ ను అభివృద్ధి పదంలో తీసుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ పై చౌకబారు ప్రకటనలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఆదివారం ఎన్టీఆర్ నగర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్, కాల్ ఎన్టీఆర్ నగర్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ తదితరులు మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్లో గతంలో రెండు సంవత్సరాల పదవీ కాలానికి అభివృద్ధి కమిటీని వేయగా ఇటీవల కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. కానీ తన భర్త పదవి పోవడంతో ఓ మహిళ ఇతర మహిళలకు కూడగట్టుకొని సయ్యద్ ఇంతియాజ్ ను లక్ష్యంగా చేసుకొని మహిళలను అవమాన పరచాడని అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మహిళలంటే ఎంతో గౌరవించే ఇంతియాజ్ ఓ మహిళ జీవితాన్ని నిలబెట్టేందుకు సామరస్యంగా పోలీస్ స్టేషన్ లో మాట్లాడదామని ప్రయత్నించగా బిజెపికి చెందిన వ్యక్తి 40 మందిని కూడగట్టుకుని స్టేషన్ నందు అనవసర రాద్ధాంతం చేయడంతో ఇంతియాజ్ అక్కలు ఇంతమంది ఇక్కడ ఎందుకు ఇది ఒక అమ్మాయి జీవితానికి సంబంధించిన అంశం సామరస్యంగా మాట్లాడుకుందామని చెప్పారని అన్నారు. కానీ సదరు బిజెపి మహిళ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన వారిని కూడగట్టుకుని ఇంతియాజ్ మహిళలను అవమానించారని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొత్తపెల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఈర్ల రాజు, కోశాధికారి డాక్టర్ రాజేందర్, సహాయ కార్యదర్శి లాగళ్ల బిక్షపతి, ఉపాధ్యక్షులు ఒర్సు అంజయ్య, ముఖ్య సలహాదారులు పల్లె పార్టీ రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి చెరుకు హరిబాబు, ఆర్గనైజర్ జక్కుల ప్రశాంత్, ఉబిది సారంగం, కస్తూరి భరత్, కొమ్ము వినయ్, గోదాసి పూర్ణచందర్, ఎన్టీఆర్ నగర్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎస్కే సైజాజి, ప్రధాన కార్యదర్శి మారుపాటి ఎలేంద్ర, ఎన్టీఆర్ నగర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ అడప నాగలక్ష్మి, ఎండి నజీమా , బొద్దుల సరిత ,పుష్ప, తుపాకుల కళావతి, శోభ, భూతం రజిత పాల్గొన్నారు.

# మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ప్రమాణస్వీకారం లో జేబుదొంగల చేతివాటం

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 08, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో జేబుదొంగలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల డబ్బులు దోచేసారు. సుమారు 25 మంది వద్ద 5 లక్షల పైగా దోచుకున్నట్లు తెలుస్తోంది.. సీరోలు మండలం కోత్తూరు(సి) గ్రామానికి చెందిన చిట్టూరి లక్ష్మి నారాయణ జేబులో నుంచి రూ.50వేలు. అదే మండలం రేకులతండా కు చెందిన తేజావత్ బాలక్రిష్ణ వద్ద రూ.15 వేలు.. మహబూబాబాద్ పట్టణానికి చెందిన తేజావత్ చిరంజీవి వద్ద రూ.12వేలు. మహబుబాబాద్ మండలం లక్ష్మి పురం గ్రామానికి చెందిన మరో వ్యక్తి దగ్గర రూ.10 వేలు ఇంకొకరి దగ్గర రూ.23 వేలు... ఇలా పదుల సంఖ్యలో భాదితులు మహబూబాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ కు క్యూ కడుతున్నారు.. గతంలో కెటిఆర్ దీక్ష వేదిక దగ్గర కూడా జేబుదొంగలు పలువురి దగ్గర చేతివాటం ప్రదర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు..



## శోభ మరణం చాల బాధాకరం..

## శోభ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన డిసిసి కార్యదర్శి లక్ష్మారెడ్డి



నెల్లికుదురుడిసెంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనికాచికల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన శోభ మరణంవారి కుటుంబానికిచాల బాధాకరం మని డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మా రెడ్డిఅన్నారు.ఆదివారంమనలోని కాచికల్లు గ్రామంలోశోభపార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శోభఅనారోగ్యంతోచికిత్స పొందుతూ మృతి చెందడం చాలా బాధాకరమని, కుటుంబ సభ్యులు మనో ధైర్యం కోల్పోకుండా గుండె నిబ్బరంగా ఉండాలని కుటుంబ సభ్యులను పరామర్శించిఓదార్చారు.వారికుటుంబాన్ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులుఇట్టే దేవేందర్ రెడ్డి,పాశం వీరయ్య ,పెరుమాండ్లమురళి,ప్రవీణ్,యాదగిరి, అశోక్ ,ఉపేందర్, తదితరులు ఉన్నారు.

## ఆధార్ పార్టీ ముఖ్య నేతల సమీక్ష సమావేశం..

## ముఖ్య అతిథిగా హాజరైన ఆధార్ పార్టీ అధినేత శేషగిరిరావు గౌడ్



హనుమకొండ డిసెంబర్ 8 మేజర్ న్యూస్: ఆధార్ పార్టీ ముఖ్య నేతల సమీక్ష సమావేశం హన్మకొండలోని హరిత హెూటల్ లో వరంగల్ లోకసభ అధ్యక్షుడు జిల్లా ఇన్చార్జి గట్టు యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆధార్ పార్టీ అధినేత శేషగిరిరావు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఆధార్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క నాయకుడు సైనికుడిలా పని చేయాలని పార్టీ సిద్ధాంతాల మేరకు నడుచుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆధార్ పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ముస్తాక్ నేహాల్



హనుమకొండ, డిసెంబర్, 08 మేజర్ న్యూస్ సూర్య,హన్మకొండ 58 వ డివిజన్ చెందిన మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. మహమ్మద్ ముస్తాక్ నేహాల్ గతంలో డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, యూత్ కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ అసెంబ్లీ కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి ,వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నాకు సహకరించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, డివిజన్ అద్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సోషల్ మీడియా వారియర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే









**నియోజకవర్గ అభివృద్ధికి 750 కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చా**

**స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిది**

**ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి**

**మనందరం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులం**

**మనం సమిష్టిగా ఉందాం**

**కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం**

**అందరికీ అందుబాటులో ఉంటా**

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

కాజీపేట ,డిసెంబర్ 08, మేజర్ న్యూస్ సూర్య, నాకున్న ఏకైక ఎజెండా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా మడికొండలోని సత్య సాయి కాన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి , నాయిని రాజేందర్ రెడ్డి , జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఎల్లప్పుడూ ఆశీర్వదించి అక్కున చేర్చుకుంటున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంత చెసిన, ఎం చేసిన తక్కువేనని తెలిపారు. ఈ గడిచిన సంవత్సర కాలంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే నియోజకవర్గ అభివృద్ధికి 750కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుక వచ్చానని తెలిపారు. ఈ ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గంలో నియోజకవర్గ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రీటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు 45 కోట్లతో 100పడకల అస్పత్రి నిర్మాణం, నియోజకవర్గ కేంద్రం రెవిన్యూ డివిజన్ గా అప్ గ్రేడ్ అయినప్పటికీ చాలా కార్యాలయాలకు స్వంత భవనాలు లేవని అందుకోసం 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజినల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణం, నియోజకవర్గ రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించడానికి 148కోట్లతో ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణం, నియోజకవర్గ కేంద్రంలో 30కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణం, రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించిందని కానీ పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉన్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి అదనంగా మరో 1500 కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని కోరగానే ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 5000వేల ఇందిరమ్మ ఇల్లు హామీ ఇచ్చారని తెలిపారు. ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 250కోట్లతో 5000వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఈ ఏడాది కాలంలో నియోజకవర్గంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్వోసి ల ద్వారా లబ్ధిదారులకు 20కోట్ల ఆర్థిక సహాయం అందజేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 10కోట్ల రూపాయలతో కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనాలు, సిసి రోడ్ల నిర్మాణం, 15కోట్లతో ఘనపూర్ నుండి తాటికొండ మీదుగా మల్లన్నగండి వరకు పీ.ఆర్ రోడ్డు నిర్మాణం తో

మొత్తం 745కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు తీసుకవచ్చానని త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇంకా ఆర్ అండ్ బీ శాఖ నుండి 125కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ నుండి 120 కోట్లు, చిల్పూర్, వేలేరు మండల తహసీల్దార్ కార్యాలయల నిర్మాణానికి మంజూరు రావాల్సి ఉందని పేర్కొన్నారు. వేలేరు, రఘునాథపల్లి మండలలో జూనియర్ కళాశాలలు రావాల్సి ఉందని వీటికి కూడా త్వరలోనే మంజూరు తీసుకవచ్చే బాధ్యత నాదని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7నాటికి సంవత్సరం పూర్తి అవుతుందని, ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మూడు అద్భుత విజయాలు సాధించిందని తెలిపారు. కానీ ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. అధికారం కోల్పోయమని బీఆర్ఎస్ పార్టీ, అధికారంలోకి రావాలని బీజేపీ పార్టీలు అసత్యాలు, తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలను సాక్ష్యాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. అందులో మొదటిది వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని రాష్ట్రంలో ఒక్క ఖరీఫ్ సీజన్ లోనే 66లక్షల 70వేల ఎకరాలలో వరి సాగు చేసి 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించినట్లు తెలిపారు. ఇది ఆల్ టైం రికార్డ్ అని వెల్లడించారు. కాళేశ్వరం నీళ్లు లేకుండానే ఇంత పెద్ద ఎత్తున వరి ధాన్యం పంట దిగుబడి సాధించామని ఇది కదా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయమన్నారు.రెండవది ఒక ఏడాదిలోనే 25లక్షల 35వేల 964మంది రైతులకు 20వేల 617కోట్ల పంట రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఇది నిజం కదా అని ప్రశ్నించారు. మూడవది ఒక సంవత్సరంలోనే 55వేల 143 ఉద్యోగ నియామకాలు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వం గత 11ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10ఏళ్లలో విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడి, భూ కబ్జాలకు పాల్పడి వేల కోట్ల ఆస్తులు సంపాదించారాని ఆరోపించారు. ఒక్క కల్వకుంట్ల కుటుంబంలోనే కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావు, సంతోష్ రావు లకు రాజకీయ పదవులు వచ్చాయని, రాజకీయంగా పదవులు వస్తే పరవాలేదు కానీ ఆ పదవులను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా ప్రజా ధనాన్ని దోచుకున్నారని అన్నారు. 2014కు ముందు మీ ఆస్తులు ఎంత ఇప్పుడు మీ ఆస్తులు ఎంత అనేది బయటపెట్టే దమ్ముందా అని సవాల్ విసిరారు. నా 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క పోలీస్ కేసు కూడా లేదని అన్నారు. కేటీఆర్ మాటిమాటికీ నేను జైలుకు వెళ్తా అంటున్నారని అవినీతికి పాల్పడక పోతే జైలుకు ఎందుకు వెళ్తారని ప్రశ్నించారు. మనందరం కలిసికట్టుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న పాలన ప్రజా పాలనను కాపాడుకోవాలని సూచించారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నా పుట్టినిల్లని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధికి సముచిత స్థానం కల్పిస్తున్నారని తెలిపారు.అంతే పట్టుదలతో వరంగల్ ఎమ్మెల్యేలు అందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో వరంగల్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రెండేళ్లలో వరంగల్ కు ఎయిర్పోర్ట్, దేవునూర్ గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి కృషి చేస్తా,గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసిందని, గత బిఆర్ ఎస్ పాలనలో వరంగల్ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ సమగ్ర అభివృద్ధికి 5వేల కోట్లు మంజూరు చేశారన్నారు. ఎన్నో ఏళ్ల కల రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మామునూరు ఎయిర్ పోర్ట్, మెగా టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు అడుగులు పడ్డాయని గుర్తు చేశారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఈ అభివృద్ధి కార్యక్రమాలు జరగడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్లే వరంగల్ అభివృద్ధి కుంటుపడిందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు వరంగల్ అభివృద్ధి గురించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన దాఖలాలు లేవని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ నగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన బాధ్యతగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని అనేకసార్లు సిఎం రేవంత్ రెడ్డి కలిసి నిధులు మంజూరుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన వరంగల్ నగరాన్ని పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం ఎనిమిది ప్రాంతాలకే పరిమితం చేశారని విమర్శించారు. జిల్లాలో అనేక ప్రాంతాలతో పాటు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని దేవుని గుట్టలను పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. కాంగ్రెస్ పాలనలో వరంగల్ నగరం టూరిజం హబ్ గా చేసుకోబోతున్నామని తెలియజేశారు. నష్కల్ నుండి హసన్ పర్తి , మరియు నష్కల్ నుండి చింతలపల్లి వెళ్ళే రైల్వే బైపాస్ లైన్ కారణంగా అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఎంపీ తెలిపారు. బీ ఆర్ఎస్ పాలనలో విద్యా రంగం పూర్తి నిర్లక్ష్యానికి గురైందన్నారు. కనీసం వైస్ ఛాన్సలర్ నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. కాకతీయ యూనివర్సిటీ ప్రస్తుత పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఇటీవల ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం అవడం జరిగిందని త్వరలోనే కాకతీయ యూనివర్సిటీ ప్రక్షాళన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నా పుట్టినిల్లు అని ఎంపీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించిన స్టేషనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ, దేవాలయ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం నిర్వహించారు.

కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య, శిరీష్ రెడ్డి, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.